జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 20 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 315 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:45 AM , సూర్యాస్తమయం : 06:16 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తా

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## డీజీపీ స్థాయి అధికారి రాసలీలలు

**కార్యాలయంలోనే మహిళలతో ముద్దుముచ్చట బయటపడ్డ వీడియోలు.. విచారణకు ఆదేశం**

బెంగళూరు,జనవరి19(ప్రజాజ్యోతి): డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి రాసలీలలు

మిగతా1 2లో..

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

**పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్**

**ఉగ్రవాద నిర్మూలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ**

న్యూఢిల్లీ,జనవరి19(ప్రజాజ్యోతి): ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని,

మిగతా 2లో..








## బీజేపీ నూతన అధ్యక్షుడుగా
# నితిన్ నబీన్

### నితిన్‌కు మద్దతుగా నామినేషన్లు

### పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవ ఎన్నిక

### నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం

**బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం ఒక్కటే నామిషన్ దాఖలు కావడంతో నితిన్ నబీన్ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ప్రకటించారు. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు జీపీ నడ్డా నితిన్ తరపున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, కిరణ్ రిజిజు, పలువురు బీజేపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత నితిన్ నబీన్‌కు మద్దతుగా బీజేపీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు, అన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు లేఖలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ పార్లమెంటరీ బోర్డు తరపున కూడా నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్ అందించారు. మొత్తం 37 నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ ప్రకటించారు. ఉపసంహరణకు గడువు ఉన్నందున నితిన్ ఎన్నికను మంగళవారం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అనంతరం నితిన్ నబీన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు.**

న్యూఢిల్లీ,జనవరి19(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్లు అన్నీ ఆయన ఒక్కరి పేరుమీదే దాఖలు అయ్యాయి. నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఢిల్లీలో నితిన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు పరిశీలించారు. భారతీయ జనతా పార్టీ కి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్ ను భాజపా మిగతా 12లో..

# స్పీకర్‌కు నోటీసులు

### స్పీకర్‌పై బీజేపీ కోర్టు ధిక్కరణ కేసు

- నోటీసులు జారీ చేసిన సుప్రీం
- విచారణ వచ్చే నెల 6కు వాయిదా



హైదరాబాద్,జనవరి19(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు మిగతా 2లో..

# మేడారంలో గద్దెల పునఃప్రారంభం

- కుటుంబంతో కలసి పాల్గొన్న సీఎం రేవంత్
- ఆకట్టుకునేలా మేడారం శిలాఫలకాలు
- గిరిజన సాంస్కృతిక వైభవం చాటేలా ఏర్పాటు



ములుగు,జనవరి19(ప్రజాజ్యోతి): మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్‌కు
# సిట్ నోటీసులు

- నేటు విచారణకు హాజరు కావాలని ఆదేశం
- ఏ విచారణకైనా మేం సిద్ధం: హరీశ్‌రావు
- రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు
- హరీశ్‌రావుకు సిట్ నోటీసులపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, జనవరి19(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసులు ఇచ్చింది. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని హరీష్ రావుకు పంపిన నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు పంపించింది. మిగతా 2లో..

## నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

### అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు?

### పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న

హైదరాబాద్, జనవరి19(ప్రజాజ్యోతి): నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని మిగతా 2లో..

## ఉన్నతాధికారులకు లంచాలు

### సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి సీబీఐ షాక్

**న్యూఢిల్లీ,జనవరి19(ప్రజాజ్యోతి):** తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి సీబీఐ షాకిచ్చింది. కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇస్తూ సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ అడ్డంగా దొరికిపోయింది. ఈ సుశీ ఇన్‌ఫ్రా లంచాల బాగోతం

మిగతా 12లో..

## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

**ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి.. నిజాబాద్‌కు ఉత్తమ్**

హైదరాబాద్, జనవరి19(ప్రజాజ్యోతి): తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్

మిగతా 12లో..



## అరబ్ అధ్యక్షుడు షేక్ రాక

### స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జనవరి19(ప్రజాజ్యోతి): యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ మిగతా 12లో..

## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా
# చర్యలొద్దు

**తెలంగాణ హైకోర్టు విచారణ... ఫిబ్రవరి 25కు వాయిదా**

హైదరాబాద్,జనవరి19(ప్రజాజ్యోతి): కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్,



మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## అవినీతి బురదలో పాలకులు !

ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బిఆర్ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఎపిలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బిఆర్ఎస్ ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బిఆర్ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్దిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరిశీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భేములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటల తో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉండవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వుకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్థితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కొట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ది పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

# స్పీకర్‌కు నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అదేవిధంగా మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్‌లపై కలిపి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది. తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి(గద్వాల), అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), ఎం.సంజయ్(జగిత్యాల), గూడెం మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), పోచారం శ్రీనివాస్‌రెడ్డి(బాన్సువాడ), కాలె యాదయ్య(చేవెళ్ల), తెల్లం వెంకట్రావు(భద్రాచలం), కడియం శ్రీహరి(స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్(ఖైరతాబాద్), ప్రకాశ్‌గౌడ్(రాజేంద్రనగర్)లు కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, చింత ప్రభాకర్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ బీఆరచవతీతీచస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు ఒకసారి 3 నెలలు, తర్వాత మరో 4 వారాల సమయాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో న్యాయనిపుణులు, అడ్వకేట్ జనరల్‌తో చర్చించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆ 10 మంది శాసన సభ్యులకు నోటీసులు జారీ చేశారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు తమ వివరణలను సభాపతి ప్రసాద్ కుమార్‌కు సమర్పించారు. తాము బీఆర్ ఎస్ పార్టీ మారలేదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని వారు తమ వివరణల్లో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశామని, ఈ సందర్భంగా సీఎం తమను సత్కరించడమే తప్ప తాము పార్టీ కండువా కప్పుకోలేదని వారు అఫిడవిట్ సైతం దాఖలు చేశారు. మరోవైపు ఫిర్యాదు చేసిన బీఆరచవతీతీచస్ ఎమ్మెల్యేలు కూడా ఆ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ ఆధారాలను సభాపతికి సమర్పించారు. మొదటగా ఐదుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండోసారి మరో ఇద్దరికి క్లీన్‌చిట్ ఇచ్చిన ఆయన మరో ఎమ్మెల్యేకు సంబంధించి తీర్పు రిజర్వులో ఉంచారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై ఇంకా విచారణ పూర్తి కాలేదు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు చెందిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగాల్సి ఉంది.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్‌కు
# సిట్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు విచారణపై దర్యాప్తు సంస్థను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతించామని, ఇంకెంత కాలం విచారణ కొనసాగిస్తారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారించడానికి ఇంకా ఏమి మిగిలి ఉందని ప్రశ్నించింది. ప్రభాకర్ రావు విచారణను త్వరగా పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు హరీశ్‌రావుకు సిట్ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ ఏకైక అజెండాగా మారిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పసలేదని, అది కేవలం రాజకీయ కక్షసాధింపు అని సర్వోన్నత న్యాయస్థానం చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసిందని కేటీఆర్ అన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో ఈ డ్రామా ముగిసినప్పటికీ మళ్లీ హరీశ్ రావుకు నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతకు దిగజారిందో అర్థమవుతుందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హరీశ్‌రావును రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులను పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. దారుణ పాలనను నిలదీస్తున్నందుకే కక్షసాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమకు చట్టం, కోర్టులపై గౌరవం ఉందని, ఏవిచారణకైనా సిద్ధమని పేర్కొన్నారు. చౌకబారు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన వివరించారు.(ష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవతం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేయగా ప్రభాకర్ రావును సైతం ప్రత్యేక దర్యాప్తు బృందం పలు మార్లు విచారించింది. ఈ కేసులో చిన్న చిన్న గ్యాప్స్‌ని కూడా ఫిల్ చేస్తూ సీపీ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ముందుకు వెళ్తోంది. ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు విచారణ కస్టోడియల్ విచారణ ఆధారంగా కీలక సమాచారం సేకరించిన ప్రత్యేకదర్యాప్తు బృందం(సిట్) ఈ కేసులో మరో సారి చార్జిషీట్ దాఖలు చేసేందుకు సిద్దమవుతోంది. ఇప్పటికే ట్యాపింగ్ బాధితులుగా ఉన్న మొత్తం 618 మందిని దాదాపు అందరి స్టేట్మెంట్‌ను రికార్డ్ చేసిన పోలీసులు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ తర్వత మరికొంతమందిని పిలిచి విచారిస్తోంది. తాజాగా బీఆరచవతీతీచస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రంలో పలు రాజకీయ పార్టీల అగ్రనాయకులను లక్ష్యంగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే అంశం మొదట్లో తీవ్ర కలకలం రేపింది. దీనిపై ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో నిందితులైన పోలీసు ఉన్నతాధికారులపై పలు కేసులు నమోదు చేసింది. వారిలో ప్రభాకర్‌రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్న, ప్రణీత్ రావులు ఉన్నారు. అప్పట్లో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించిన ప్రభాకర్‌రావుపై ఈ కేసులో పలు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీస్ శాఖ ఇప్పటికే దర్యాప్తు చేపట్టింది. అందులో భాగంగా ఫోన్‌లు ట్యాప్ అయిన నేతలు ఈటల రాజేందర్, మహేశ్ కుమార్ గౌడ్, బండి సంజయ్ తదితర నాయకులను పిలిచి వాంగ్మూలం తీసుకుంది. సిట్ విచారణను ముమ్మరం చేసింది. తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు సిట్ ఎదుట లొంగిపోయారు.

# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

# మేడారంలో గద్దెల పునఃప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మేడారంలో సమ్మక్క-సారలమ్మ ఆలయ పునర్నిర్మాణం , అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో కనిపించే ఫ్రేమ్డ్ ప్లేట్లు లేదా ఎ÷-లాస్టిక్ బోర్డులలా కాకుండా, ఇక్కడ ఆదివాసీల జీవన విధానం , వారి సంస్కృతి ఉట్టిపడేలా అత్యంత ప్రత్యేకంగా వీటిని రూపొందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ శిలాఫలకాలను ప్రారంభించారు.

ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల శైలిని ప్రతిబింబించేలా, రాయిని సహజంగా ఉంచి దానిపైనే వివరాలను చెక్కడం ఈ శిలాఫలకాల ప్రధాన ప్రత్యేకత. ఈ శిలాఫలకాల చుట్టూ గిరిజన మహిళల రూపరేఖలు కలిగిన శిల్పాలను, అలాగే వారి సంప్రదాయంలో కీలకమైన డప్పు వాయిద్య కళాకారుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఆదివాసీల జీవన విధానంలో కొమ్ముబూరలు, డప్పు వాయిద్యాలు , గిరిజన నృత్యాలకు ఉన్న ప్రాముఖ్యతను ఈ శిల్పాలు చాటిచెబుతున్నాయి. కేవలం పనుల వివరాలకే పరిమితం కాకుండా, గుడి చరిత్రను , గిరిజన సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించేలా వీటిని తీర్చిదిద్దారు. అటవీ శాఖ అధికారులు, ఐఏఎస్ అధికారులు , దేవాదాయ శాఖకు సంబంధించిన ముఖ్య కార్యదర్శుల నుండి కింది స్థాయి అధికారుల వరకు, ఈ అభివృద్ధి పనుల్లో భాగస్వాములైన అందరి పేర్లు చిరకాలం నిలిచిపోయేలా గ్రానైట్ రాళ్లపై చెక్కించారు. మేడారానికి వచ్చే భక్తులకు గిరిజన సంస్కృతిని పరిచయం చేస్తూ, ఈ శిలాఫలకాలు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## నోబెల్ శాంతి బహుమతిపై ట్రంప్ మారోమారు అసహనం

వాషింగ్టన్,జనవరి19(ప్రజాజ్యోతి): తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని, అయినా తనకు నోబెల్ బహుమతి ఇవ్వలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు ట్రంప్ ఓ లేఖ రాశారు. ఇకపై శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నానని ట్రంప్ ఆ లేఖలో పేర్కొన్నారు. నార్వే ప్రధానికి ట్రంప్ రాసిన లేఖ లీక్ కావడం చర్చనీయాంశంగా మారింది. శాంతి ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైనది అయినప్పటికీ, ఇకపై తాను ఆ దిశగా ఆలోచించనని ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించి మాత్రమే తాను ఆలోచిస్తానని చెప్పారు. తనకు నోబెల్ బహుమతి రానందునే ప్రపంచ వ్యవహారాల పట్ల తన దృక్పథం మారిందని ఆ లేఖలో ట్రంప్ పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడం వల్ల కలిగిన నిరాశ నుంచే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాన్ని ప్రారంభించానని ఆ లేఖ ద్వారా ట్రంప్ పరోక్షంగా అంగీకరించారని పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ అభిప్రాయపడింది. కాగా, అమెరికా అధ్యక్షుడి నుంచి తాను ఓ లేఖను అందుకున్నట్టు నార్వే ప్రధాన మంత్రి స్టోర్ స్థానిక వార్తాపత్రిక 'ఆఫ్టెన్‌పోస్టెన్'కు వెల్లడించారు. నార్వే, ఫిన్లాండ్, ఇతర ఐరోపా దేశాలపై సుంకాలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి తాను ట్రంప్‌నకు ఒక లేఖ పంపానని తెలిపారు. ఆ లేఖకు ప్రతిస్పందనగా ట్రంప్ తన అసంతృప్తిని వెల్లడించారని స్టోర్ పేర్కొన్నారు. ట్రంప్ నుంచి తనకు వచ్చిన లేఖలో ఉన్న విషయాలు పైన పేర్కొన్నవే అని కూడా స్టోర్ ధ్రువీకరించారు.

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజిలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేదాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక



వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉ ందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉ ందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేదాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

## డీజీపీ స్థాయి అధికారి రాసలీలలు

మొదటిపేజీ తరువాయి..

బయటపడ్డాయి. తన కార్యాలయంలో మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోల్లో కర్ణాటక సీనియర్ పోలీసు అధికారి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తోంది. డీజీపీ



కార్యాలయంలోని సిబ్బంది ఈ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి వెళ్లడంతో ఘటనపై దర్యాప్తు చేసి, వివరణ ఇవ్వాలని సంబంధిత శాఖకు సూచించారు. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు నిజం కావని.. తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని సీనియర్ పోలీసు అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి నా పైఅధికారులు ఉ ద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఆరోపించారు. కాగా గతేడాది బంగారం అక్రమరవాణా కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యారావుకు రామచంద్రరావు సవతి తండ్రి. అప్పట్లో బంగారం అక్రమ రవాణా కేసులో ఆయన పేరు వాడుకునే విమానాశ్రయాల్లో రన్యారావు భద్రతా తనిఖీలను తప్పించుకునేదని ఆరోపణలు వచ్చాయి.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల

**కలెక్టర్ అభిలాష అభినవ్**

సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సన్నద్ధతను సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. ఇటీవలి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు, ముఖ్యమంత్రి కార్యాలయం, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిందని వివరించారు.

సీఎం పర్యటన విజయవంతం చేసినందుకు అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి కలెక్టర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అక్షరం ప్రజల కోసం అన్ననినాదాన్ని నిజం చేస్తు ప్రజా సమస్యలు వెలికి తీస్తున్న ప్రజా జ్యోతి దినపత్రిక

## క్యాలెండర్ ఆవిష్కరణలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జుపటేల్ వెల్లడి



**ఖానాపూర్ జనవరి 19 (ప్రజా జ్యోతి) :** "ప్రతి అక్షరం ప్రజల కోసం" అన్న నినాదాన్ని నిజం చేస్తూ ప్రజా సమస్యలు నిష్పక్షపాతంగా వెలికి తిస్తున్న దినపత్రిక "ప్రజా జ్యోతి "అని ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధుల నాయకుల కార్యకర్తల పాత్రికేయుల సమక్షంలో "ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించారు" ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు అధికారులకు వారదలుగా ఉంటూ ప్రజా సమస్యలతో పాటు సంక్షేమ పథకాల వార్త సేకరణ, చేస్తూ అధికారుల ప్రజా ప్రతినిధుల మధ్య ఆటంకాలను తొలగించి నిజాన్ని నిగ్గు తెలుసున్న విలేకరులను ప్రశంసించారు. అభివృద్ధిలో అధికారులు ప్రభుత్వాలతో పాటు పత్రిక వ్యవస్థ సైతం ఒకటిగా మెలుగుతోందని బొజ్జు పటేల్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో "ప్రజా జ్యోతి" నియోజకవర్గ ఇన్చార్జ్ సీనియర్ పాత్రికేయులు మంత్రరాజం దేవేందర్. మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్. ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ ఖానాపూర్ మండల పట్టణ శాఖ పార్టీ అధ్యక్షులు దొనికెని దయానంద్ నిమ్మల రమేష్ తర్లపాడు యువ సర్పంచ్ పొలంపల్లి సచిన్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అంకం రాజేందర్, రాజుర సత్యం మాజీ మార్కెట్ చైర్మన్ కడార్ల గంగా నరసయ్య శ్రీపాద శేషాద్రి మడిగల గంగాధర్ రాస మల్ల అశోక్ అమంద శ్రీనివాస్ దాత్రికా రాము లతోపాటు స్థానిక ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ పాత్రికేయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి- కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, (ప్రజాజ్యోతి) :** కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం బాసర ఐఐఐటీ సమావేశ హాల్లో నూతనంగా ఎన్నికైన భైంసా, లోకేశ్వరం మండలాల సర్పంచ్‌లకు నిర్వహించిన శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పంచాయతీరాజ్ చట్టం, సర్పంచ్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచ్‌లు కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సర్పంచ్‌లు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేలా చూడాలని సూచించారు. సర్పంచ్?లకు అవసరమైన సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శిక్షణ తరగతుల్లో అధికారులు తెలియజేసే అంశాలను శ్రద్ధగా విని, తమ విధులపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్?లను వారి విధులు, బాధ్యతలపై ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాదు, ఒక కుటుంబం మొత్తపు జీవితాన్ని నాశనం చేస్తుంది



**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా - బ్లాక్ స్పాట్ల సందర్శన**
**- రోడ్ సేఫ్టీ, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలు**




**మంచిర్యాల, 19, జనవరి (ప్రజాజ్యోతి) :** మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాదని, ఒక కుటుంబం మొత్తపు జీవితాన్ని నాశనం చేస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజున బ్లాక్ స్పాట్ల సందర్శన, రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్, పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి మేడిపల్లి సెంటర్ వద్ద ఉన్న బ్లాక్ స్పాట్?ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్?లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలపై అవగాహన కల్పించారు. సీపీ మాట్లాడుతూ, పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల పరిధిలో పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్లను సందర్శించి, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తితో పాటు ఒక కుటుంబం మొత్తం జీవితం ఎలా ప్రభావితమవుతుందో ప్రజలకు, వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై కూడా సవివరంగా తెలియజేశారు.మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష లేదా సామాజిక సేవ (సోషల్ సర్వీస్) విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహన దారులు సీట్?బెల్ట్ తప్పనిసరిగా వినియోగించ దం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడిపితే ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి రాంగ్ రూట్?లో వాహనం నడపడం, సిగ్నల్ జంపింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు మరియు వాటిపై తీసుకునే చట్టపరమైన చర్యల గురించి తెలియజేశారు. మత్తులో అతివేగంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ముప్పు అని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదం జరిగితే, అది హత్యకు సమానమైన నేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి అయితే, శిక్ష పడిన పక్షంలో సస్పెన్షన్ చర్యలు తప్పవని తెలిపారు. సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ డిసిప్లిన్ పాటించడం ఎంత ముఖ్యమో కూడా వాహనదారులకు వివరించారు.మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన మరియు కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావం గురించి ప్రజలకు, వాహనదారులకు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడప కుండా, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్ కిరణ్, ట్రాఫిక్ ఎస్సై హరీశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం కలం అంకితం



**మంచిర్యాలరూరల్ జనవరి19(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల డివిజన్ సబ్ కలెక్టర్ శ్రీనివాసరావు ప్రజాజ్యోతి పత్రిక క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజాజ్యోతి పత్రిక సమాజంలో నెలకొన్న సమస్యలను లోతుగా విశ్లేషించి అధికారుల దృష్టికి తీసుకువస్తోందని పేర్కొన్నారు.బాధ్యతాయుతమైన జర్నలిజంతో ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రికగా ప్రజా జ్యోతి గుర్తింపు పొందిందన్నారు.భవిష్యత్తులో ప్రజా సమస్యలను ప్రతిబింబించే ప్రజల గొంతుగా మరింత ఖ్యాతి సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రజల స్వరాన్ని వినిపిస్తున్న మరో గొంతుక



**మంచిర్యాలరూరల్ జనవరి 19 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా రవాణా శాఖ అధికారి వి.గోపి చేతుల మీదుగా ప్రజాజ్యోతి పత్రిక క్యాలెండర్? ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాజ్యోతి సామాన్యుల ప్రతి సమస్యను అధికార యంత్రంగానికి తెలియపరిచే విధంగా వార్తలను ప్రచురిస్తుందని తెలిపారు. సమాజంలో తన పాత్ర పోషిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రికగా ప్రజాజ్యోతి ప్రత్యేక పేరు సంపాదించుకొందని పేర్కొన్నారు.ప్రజా కలంగా ప్రజాజ్యోతి నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లింగయ్యతో పాటు మండల రిపోర్టర్ పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన న్యూ పోచంపాడ్ గ్రామ వార్డు మెంబర్లు




**నిర్మల్, జనవరి 19 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ రూరల్ మండలం న్యూ పోచంపాడ్ గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ లు సంపంగి శ్రీనివాస్, సంపంగి స్వప్న, గంగారపు శశి కుమార్ లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, గ్రామ సర్పంచ్ కొండ పద్మ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాంశంకర్ రెడ్డి, నాయకులు తలరి రాజేశ్వర్,కొండ నరేంద్ర,తలారి పోశెట్టి, టీ.పోషెట్టి, రఘు, తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

**- రసవత్తరంగా మారిన మున్సిపల్ ఎన్నికలు**
**- మున్సిపల్ ఎన్నికలవేళ పార్టీ మారుతున్న నాయకులు**
**- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన మాజీ కౌన్సిలర్**




**నిర్మల్, జనవరి 19 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రీనగర్ కాలనీ (13వ వార్డ్ )తాజా మాజీ కౌన్సిలర్ తులసి నర్సగౌడ్ తో పాటు కాలనీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిర్మల్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మహేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, మాజీ కౌన్సిలర్ భూపతి రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్ తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ

**- అడ్వకేట్ జగన్ మోహన్ బిఎస్పీ జిల్లా అధ్యక్షులు**



**నిర్మల్, జనవరి 19 (ప్రజాజ్యోతి) :** ప్రజల అభివృద్ధి కోసం,సంక్షేమం కోసం నిరంతరం ప్రశ్నించే గొంతుకలను అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నిర్మల్, భైంసా, ఖానాపూర్ లలో బీఎస్పీ ఎన్నికలలో పోటీ చేస్తుందని,బీఎస్పీ అభ్యర్థులను ఆదరించాలని నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని కూడబెట్టుకొని ఎన్నికల్లో గెలిపించుకోవడమే తమ ప్రదాన ఏజెండా అని ఆయన ప్రకటించారు.జిల్లా వ్యాప్తంగా ప్రజల మద్దతుతో విజయం సాధిస్తుందని ప్రజలు విశ్వాసం బిఎస్పికి ఉన్నదని తెలియజేశారు.మున్సీపల్ ఎన్నికల్లో నీలి జెండా ఎగురవేయుటకు కృషి చేయాలని పార్టీ నాయకులకు, బహుజన వాదులకు కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా ప్రజల శ్రేయస్సు కోరకు పోటీ చేస్తున్న బీఎస్పీ గెలుపు ప్రజలకు గెలుపుగా కానున్నదని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బిఎస్పీ క్రియాశీల పాత్ర పోషించబోతున్నదని, వజ్రాయుధం లాంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రశ్నించే గొంతుకలను గెలిపించుకోవాలని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం రావాలని ముఖ్య ఉద్దేశంతో బీఎస్పీ కొనసాగుతున్నదని మేధావులు ఆలోచించి బిఎస్పీని ఆదరించాలని జగన్ మోహన్ కోరారు.

## అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలి

**- సిడిపిఓ శ్రీలత వెల్లడి - 5 మండలాల అంగన్వాడీల సమావేశం**




**ఖానాపూర్ జనవరి 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ప్రాజెక్టు పరిధిలోని ఐదు మండలాల అంగన్వాడి సెంటర్ ఉపాధ్యాయుల సమావేశం సోమవారం ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సమావేశంలో శ్రీలత మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించుకోవాలన్నారు అంగన్వాడికి వచ్చే పిల్లలపై శ్రద్ధ వహించి ఇంటింటా తిరిగి పిల్లల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలన్నారు అంగన్వాడి సెంటర్లను పరిశుభ్రంగా ఉంచాలని పిల్లలను రోజుకు రెండుసార్లు తూకం వేసి బరువు నమోదు చేయాలని సమావేశంలో ఆదేశించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్యామల ప్రేమలత సువర్ణ రాధా షహనాజ్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు

## బంబార గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 19 :** వాంకిడి మండలంలోని బంబార గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులను సోమవారం గ్రామ సర్పంచ్ బెండరే క్రిష్ణజీ, ఉపసర్పంచ్ జాడి సంతోష్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని పేద కూలీ కుటుంబాలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనులు చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనులు పారదర్శకంగా నిర్వహించి, ప్రతి పనిదినానికి తగిన వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్?ఏ రామక్రిష్ణ చారి, మేటీలు రాజశేఖర్, సునీల్?లు పాల్గొనగా, గ్రామ ఉపాధి హామీ కార్యకర్తలు, కూలీలు ఉత్సాహంగా హాజరయ్యారు.

## కార్మిక--కర్షక వ్యతిరేక చట్టాల రద్దు కోరుతూ నిరసన




**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 19 ప్రజాజ్యోతి :** కొమురంభీం ఆసిఫాబాద్, సాక్షి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ఎదుట శనివారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్?కుమార్ విమర్శించారు. రైతు సంఘం జిల్లా కన్వీనర్ దుర్గం దినకర్ కార్పొరేట్ అనుకూల విత్తన బిల్లుతో పాటు విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనపర్తి బస్ డిపోలో బస్సుల కొరత.. ప్రయాణికుల అవస్థలు

వనపర్తి ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి): వనపర్తి బస్ డిపోలో బస్సుల కొరత కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం నుంచే డిపోకు చేరుకున్న ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేక గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి అధ్యక్షుడు



సతీష్ యాదవ్ డిపో మేనేజర్‌ను సంప్రదించి ప్రయాణికుల సమస్యను వివరించారు. ప్రస్తుతం సరిపడా బస్సులు లేవని, ఉన్నవి హైదరాబాద్‌కు వెళ్లాయని అధికారులు చెప్పగా, గట్టిగా డిమాండ్ చేయడంతో రిజర్వ్‌లో ఉన్న రెండు బస్సులను పంపిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రెండవ డిపోగా పేరుగాంచిన వనపర్తి డిపోలోనే ఈ స్థాయిలో బస్సుల కొరత ఉండడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా వచ్చిన వెయ్యి బస్సుల్లో వనపర్తి జిల్లాకు కేటాయింపులు ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. ఇకపై ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేను అఖిల పక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కోరారు.

# ప్రజావాణికి 54 ఫిర్యాదులు

గద్వాల జనవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు అందరు





విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లతో కలిసి కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.54 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి జిల్లా అధికారులు తప్పనిసరిగ అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర స్కూల్ విద్యార్థి మృతి

## విద్యార్థి మృతి పట్ల రాఘవేంద్ర హై స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 19: ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ.. అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో



విద్యార్థి మృతి సోమవారం ఉదయం శాంతినగర్ లో రాఘవేంద్ర ప్రైవేట్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఉప్పరి గిరి అనే అబ్బాయి ఇంట్లో తల్లిదండ్రులకు నేను స్కూల్ కి వెళ్తున్నా అని చెప్పి స్కూల్ కి వెళ్లకుండా శాంతినగర్ లో ఉండే ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు గిరి అనే విద్యార్థికి స్కూల్లోనే ఏమైనా టీచర్లు పెట్టే మానసిక ఒత్తిడికి లోనై ఆ విద్యార్థి భయపడి ఉరి వేసుకొని చనిపోయాడని ఎమ్మార్పీఎస్.ఏంఎస్ ఎఫ్ భావిస్తుంది.ఎందుకంటే విద్యార్థులపై ప్రైవేట్ స్కూల్లో టీచర్లు చదువు విషయంలో కానీ ఫీజుల విషయాలలో గాని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం చాలా మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు అందులో భాగమే శ్రీ రాఘవేంద్ర హై స్కూల్లో కూడా విద్యార్థి మానసిక ఒత్తిడికి గురైనందున ఆత్మహత్య చేసుకున్నాడు అని ఎమ్మార్పీఎస్.ఎమ్మెస్ ఎఫ్ ఎఫ్ భావిస్తుంది దీనిపై సమగ్ర విచారణ జరిపి రాఘవేంద్ర హై స్కూల్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొంకల భీమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి,దండోరా సీనియర్ నాయకుడు రేపల్లె లాజర్,శాంతిరాజు, ఏసేపు మాదిగ ఎమ్మార్పీఎస్ వడ్డేపల్లి మండల అధ్యక్షులు కాశపోగు రాజశేఖర్, మాదిగ ఏంఎస్ ఎఫ్ వడ్డేపల్లి మండల అధ్యక్షుడు ప్రగటూరు విజయ్,జులకల్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## ఐదేళ్ల పదవీకాలాన్ని సద్వినియోగం చేసుకోండి: నూతన సర్పంచులకు కలెక్టర్ పిలుపు





వనపర్తి ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి): ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతా యుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం రాజపేట శివారులో ఉన్న వైటీసీ భవనంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతా యుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులకు తమ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ శిక్షణ శిబిరాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్న అన్ని కీలక అంశాలను సర్పంచులు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. సర్పంచులకు ఐదు సంవత్సరాల పదవీకాలం ఉంటుందని, ఈ ఐదు సంవత్సరాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులందరూ తమ విధుల్ని తెలుసుకొని సమర్థవంతంగా పనిచేయాలని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం తాను సర్పంచులకు ఎప్పుడు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో భాగంగా ఇదివరకు సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వారితో కొంతసేపు నూతన సర్పంచులకు అనుభవాలను పంచుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. గతంలో వారు సర్పంచులుగా ఉన్న సమయంలో చేసిన మంచి పనుల గురించి, విధుల పట్ల వారికున్న అవగాహన గురించి తోటి వారితో పంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచులకు కలెక్టర్ శిక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. సమావేశంలో డీపీఓ తరుణ్, డిఎల్పిఓ రఘునాథ్, ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలు నేరపూరితమైనవి

**బిఆర్ఎస్ తో పెట్టుకున్న మహామహులు మట్టికొట్టుకుపోయారు**

**జిల్లాల జోలికొస్తే అగ్గిరాజేస్తాం**

**రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు విధ్వంసపాలన**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కాకుండా విధ్వంసపాలన చేస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో సోమవారం బీఆర్ఎస్ ముఖ్యనాయకులతో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చాలంటూ ముఖ్యమంత్రి పిలుపునివ్వడం సంఘవిద్రోహ శక్తుల చర్యతో సమానమని, వెంటనే ఆయనపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి చట్టంపై అవగాహన లేకపోయినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ గద్దెలు కూల్చాలని వ్యాఖ్యానించడం విద్వేషాలను రెచ్చగొట్టడమేనని, సీఎం చేసిన వ్యాఖ్యలు నేరపూరితమైనవని అన్నారు. సీఎం పదవికి కళంకం తెచ్చేలా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలు చేయమంటే అవమానకరంగా మాట్లాడటం దుర్మార్గమని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. జిల్లాలు ఏర్పడి పదేళ్లు పూర్తయ్యాయని, ప్రజలు పాలనకు అలవాటు పడ్డారని చెప్పారు. జిల్లాల జోలికి వస్తే ప్రజలు పార్టీలకు అతీతంగా ఉద్యమిస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి భవిష్యత్ తెలంగాణపై దృష్టి, విజన్ లేదని



పరిస్థితి ప్రజలకు తెలుసన్నారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారంటూ చెబుతున్నవారిని రాజీనామా చేయించి తిరిగి ఎన్నికల్లో పోటీ చేయించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేయకుండా, బీఆర్ఎస్ నిర్మించిన పనులకు రిబ్బన్‌లు కట్ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నీళ్లు అందించామని గుర్తు చేశారు. జిల్లాల రద్దుపై ప్రభుత్వం ఆలోచనలు చేయడం విమర్శించారు. జిల్లాల రద్దు వల్ల ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే జిల్లాల రద్దుకు అంగీకరించినట్లేనని ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ చైర్మన్లు బి.లక్ష్మయ్య, రమేష్ గౌడ్, కరుణశ్రీ, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మఖ్తల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు జనసేన పార్టీ సిద్ధం

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలి: మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో



గట్టి పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధమైందని జనసేన పార్టీ రాష్ట్ర ఆడ్ హాక్ కమిటీ సభ్యులు,మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారంగా ఉమ్మడి మహబూబ్ నగర్ మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ ముమ్మాడి ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను విడుదల చేసింది రిజర్వేషన్ల ఆధారంగా మఖ్తల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో పూర్తిస్థాయిలో పోటీ చేసేందుకు జనసేన పార్టీ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నందున అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి వార్డుకు ఇద్దరినీ ఇన్చార్జిలో నియమించడం జరిగిందని మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి జనసేన పార్టీ జెండా ఎగరవేసే దిశగా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు డాక్టర్ మణికంఠ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడ్ హాక్ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలలో మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంపూర్ణంగా ఆయా మున్సిపల్ మరియు కార్పొరేషన్ లో ఎన్నికల్లో ప్రతి వార్డు నుండి పోటీ చేసేందుకు జన సైనికులు సిద్ధం కావాలని ఆదేశాలు ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీలో పోటీ చేసేందుకు ఇప్పటికే పూర్తి స్థాయిలో జనసేన పోటీకి సిద్ధమైందని, అందులో భాగంగా మన మఖ్తల్ మరియు నారాయణపేట జిల్లా అన్ని మున్సిపల్ కేంద్రాలలో జనసేన పోటీలో ఉంటుందని తెలిపారు. ప్రస్తుతానికి మఖ్తల్ మున్సిపాలిటీలో 2,5,7 వార్డుకు అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు ఆయన చేస్తున్న సమాజ సేవ జీరో బడ్జెట్ రాజకీయాలు యువత రాజకీయాలలోకి రావాలని ఆయన కన్నా కలలు ఈ రోజు తెలంగాణలో కూడా సంపూర్ణంగా సాకారమవుతున్నాయి. జనసేన పార్టీలోకి కూడా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యువతీ యువత మహిళలు ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు వయో భేదం లేకుండా ఈ రోజు మా అధినేత చేస్తున్న సేవకు ఆకర్షితులయ్యి జనసేన పార్టీలో చేరుతున్నారు. మాకు ఎలాంటి మేనిఫెస్టో లేదు మాకు ఉన్నదంతా ఒకటే ఒకటి పవన్ కళ్యాణ్ ఆలోచన ఆయన అనుసరిస్తున్న ఆచరణ దేశం కోసం సనాతన ధర్మం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నం ఎక్కడ అభివృద్ధి లేదో అక్కడ ఆయన కొన్ని గంటల్లోనే ఆయన చేస్తున్న అభివృద్ధి ఎక్కడ సమస్య ఉంటే అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే గొప్ప నాయకుడు సంపాదించిన డబ్బును కూడా రాష్ట్రం కోసం పేదల కోసం దేశం కోసం ఆయన సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తినే మా మేనిఫెస్టో కావున యువత రండి రానున్న రెండు దశాబ్దులు మనదే ఇక్కడ మఖ్తల్ లో ప్రతి వార్డ్ లో జనసేన పార్టీ నుండి యువనాయకులు బరిలో ఉంటారు కావున ప్రజలు ఆలోచించి ఆశీర్వదించండి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు హనుమంతు,రామన్ గౌడ్,గౌడి బాలురెడ్డి,శివప్రసాద్,ఉమేష్,నరేష్ గౌడ్,ప్రవీణ్ శ్రీను,వెంకటేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలపై బీఆర్ఎస్ సమరభేరి

## బీజేపీ - కాంగ్రెస్ కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నాయి మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, జనవరి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్‌నగర్ పట్టణ డివిజన్‌ల వారీ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఘాటు ప్రసంగం చేశారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు లోపాయికారీగా కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలదేనని అన్నారు. డివిజన్‌ల వారీగా గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా పార్టీ ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. పార్టీకి నష్టం చేసే విధంగా



ఎవ్వరూ వ్యవహరించవద్దని హెచ్చరిస్తూ, భవిష్యత్తులో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా), మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. గ్రామాల్లో పర్యటనలకు వెళ్తే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో సమస్యలు ఏకరువు పెడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. మెడికల్ కాలేజీతో పాటు వెయ్యి పడకల ఆసుపత్రిని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తీసుకువచ్చామని గుర్తు చేశారు. అప్పట్లో ప్రారంభమైన అనేక అభివృద్ధి పనులు ప్రస్తుతం నిలిచిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిచేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ అంశాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తామని, హైదరాబాద్‌కు సమాంతరంగా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్ట్‌ను పూర్తిచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, ఆంధ్ర ప్రాంతానికి మేలు చేసే విధంగా పాలన సాగుతోందని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్ రెడ్డి, అనంత రెడ్డి, రెహమాన్, ఆంజనేయులు, ప్రవీణ్, నరేందర్, రాము, వెదవత్, నవకాంత్, కిషోర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం

◆ పాల శీతలీకరణ కేంద్రానికి శంకుస్థాపన
◆ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**పరకాల, జనవరి 19, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు మరియు వడ్డీ లేని రుణాలను శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభి వృద్ధి, సామాజిక అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పట్టణంలోని 103 మహిళా సంఘా లకు రూ.33,93,925 వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబ అభివృద్ధిలో మహిళలే కీలకమని, మహిళలపై పూర్తి నమ్మకంతో పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి మహిళకు పారదర్శకంగా, ప్రణాళికా బద్ధంగా ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**నడికూడలో పాల శీతలీకరణ కేంద్రానికి శంకుస్థాపన :** నడికూడ మండల కేంద్రంలో నిర్మిస్తున్న పాల శీతలీకరణ కేంద్రం (బిఎంసి) భవనానికి సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలతో మహిళల కోసం ఏర్పాటు చేసిన పరకాల ఇందిరా మహిళా డైరీని ప్రభుత్వ సహకారంతో, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. పాడి పరిశ్రమల అభివృద్ధితో మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞమని, పరకాల నియోజకవర్గ ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అడిషనల్ కలెక్టర్ ఎన్.రవి, డిఆర్‌డిఏ పి డి మేన శ్రీను, పరకాల ఆర్డీఓ డాక్టర్ కె నారాయణ, పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, నడి కూడ తహసిల్దార్ రాణి, అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గడపగడపకు మోడీ అభివృద్ధి ఫలాలు ప్రజలకు వివరించాలి

డాక్టర్ రాణా ప్రతాపరెడ్డి



**నర్సంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధంగా కండి మున్సిపాలిటీ పైన కాషాయం జండా ఎగిరే విధంగా కృషి చేయాలని - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఅన్నారు. నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రానున్న నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 30 వార్డులలో అభ్యర్థులుగా నిలబడి మున్సిపాలిటీ పైన కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడాలని, బిఆరచవతీతీచస్ కాంగ్రెస్ అవినీతి పాలనను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు, అవినీతి పరమైన బిఆరచవతీతీచస్, దౌర్జన్యపరమైన కాంగ్రెస్ పాలనను 420 హామీలను చూసి ప్రజలు విసుకు చెందారని ప్రజలందరూ కూడా బిజెపికి ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.పోటీ చేసే అభ్యర్థులు అందరు కూడా బూత్ పటిష్టంగా చేసుకొని గడప గడపకు మోడీ చేసేటువంటి అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను తీసుకెళ్లాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వి రాజ్,జూలూరి మనీష్ గౌడ్ , శీలం సత్యనారాయణ, బాల్నే జగన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ళ రామచందర్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత పట్టణ నాయకులు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల్లారా భాష మార్చుకోండి.. బేషరతుగా క్షమాపణ చెప్పండి..



**నర్సంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట తెలంగాణ ఉద్యమనేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు.. నర్సంపేట పట్టణ బిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్,నర్సంపేట రూరల్ మండల మాజీ అధ్యక్షులు నామాల సత్యనారాయణలు ఈ సందర్భంగా పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా నర్సంపేట మున్సిపాలిటీలో జరుగుతున్నటువంటి దోపిడీని , మట్టి దందాను ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించిన విషయాన్ని ప్రజల పక్షాన పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని ఆధారాలతో కూడిన వివరాలతో ప్రశ్నించడం జరిగింది.దానికి ప్రజలకు సమాధానం చెప్పవలసిన దొంతి మాధవ రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే గా రెండు సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకుని ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన దొంతి మాధవరెడ్డి గారు ప్రజల యొక్క ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత మీకు లేదా అధికారులు చట్టాలకు లోబడి పని చేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా వీటి మీద ప్రశ్నిస్తే నీ కింది నాయకులతో స్థాయిలేని వారితోటి నీచంగా అసభ్యంగా సభ్య సమాజం సిగ్గుపడే విధంగా మహిళల ముందు అగౌరవంగా మాట్లాడించడం ఇదేనా మీరు నర్సంపేట ప్రజలకు నేర్పుతున్న సంస్కృతి భాష విధానం మీరే గనుక మట్టి దందాకు మైనింగ్ దందాకు దోపిడీకి పాల్పడకపోతే ఎందుకు సమాధానం చెప్పడం లేదు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మీరు ఓడిపోతారని ఒక భయంతో మీరు ఎలక్షన్స్ లలో గొడవలను అల్లర్లను సృష్టించడానికి రెచ్చగొట్టే విధంగా మాట్లాడి ఎన్నికలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు.అభివృద్ధి చేయడం చేతకాక ,తెచ్చిన నిధులను రద్దుచేసి నాణ్యతలేని పనులతో కాంట్రాక్టులు పనులు చేస్తున్న మాధవ రెడ్డి,మేము కూడా మీ నాయకుల వలే అసభ్యంగా మాట్లాడగలం కానీ మాకు మా నాయకుడు నేర్పిన సంస్కారం ఉంది.మా నాయకుడు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో నంబర్ వన్ గా తీర్చిదిద్దారు అలాంటి గౌరవం గల ఉండేటువంటి వ్యక్తి పట్ల చిల్లర భాష అసభ్య మాటలు మాట్లాడుతున్న నాయకులారా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోండి.. మీరు మీ స్థాయి మీ ప్రవర్తన ప్రజలు గమనిస్తున్నారు రానున్న ఎన్నికల్లో మీకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం గ్యారంటీ ఇప్పటికైనా ఇలాంటి చిల్లర మాటలు కారు కూతలు ఆపకపోతే ప్రజాక్షేత్రంలో మీకు తగిన బుద్ధి చెప్పక తప్పదు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు,క్లస్టర్ బాధ్యులు, మాజీ జెడ్పీటిసి,మాజీ కౌన్సిలర్స్, పట్టణ ఉపాధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,పట్టణ యూత్ అధ్యక్షులు,పట్టణ మహిళా అధ్యక్షురాలు,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు,పట్టణ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేకుండా సెప్టిక్? ట్యాంకుల నిర్మాణ పనులు

- ప్రమాదకరంగా మరుగుదొడ్ల నిర్మాణం
- మేడారంలో తూతూ మంత్రంగా అభివృద్ధి పనులు
- ఆర్ డబ్ల్యూఎస్ శాఖ నిర్లక్ష్యం



**మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా త్రాగునీరు,మరుగుదొడ్ల ఏర్పాట్లు చేపట్టిన ఆర్‌డబ్ల్యూ ఎస్‌శాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. మేడారం జాతర పరిసరాల్లో ఎలాంటి రక్షణ లేకుండా సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం సంబంధిత కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. అయినా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గడువు లోపు పనులు పూర్తి చేస్తే చాలు..అవి భక్తులకు ఉపయోగపడితేంటి ఉపయోగపడకున్నా మాకేంటన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. జాతర పరిసరాల్లో రేకులతో తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యూ ఎస్ శాఖ చేపట్టింది. సెప్టిక్? ట్యాంకుల కోసం గుంతలు తవ్వించి దానిపై రక్షణగా తడకలు ఏర్పాటు చేయాలి. దుర్వాసన రాకుండా, అందులో ఎవరూ పడకుండా చర్యలు చేపట్టాలి. కానీ అధికారులు మాత్రం సెప్టిక్? ట్యాంకుపై కేవలం కవర్? కప్పి వదిలేశారు. జాతర సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. భక్తులు సెప్టిక్? ట్యాంకులో పడిపోయో ప్రమాదం ఉందిఅలాగే మరుగుదొడ్ల వద్ద ఓడలతో ఏర్పాటు చేసిన నీటి కుండీలు పగిలిపోయి దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉంటే జాతరకు వచ్చిన భక్తులకు తాగునీటి సౌకర్యం ఎలా కల్పిస్తారో అధికారులకే తెలియాలని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక ఘట్టం ముగిసింది

– మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క



**ఏటూర్ నాగారం జనవరి 19 ప్రజాజ్యోతి :** సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక ఘట్టం ముగిసింది అని మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క అన్నారు. సోమ వారం మేడారంలోనీ హరిత హోటల్లో మంత్రి సీతక్క పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బుధవారం నాడు మండే మెలిగే పండుగ ఉంది. మండే మెలిగే పండుగ నుంచి నిండు పండగ వరకు ఇదే రకంగా విజయవంతం చేయాలి. అన్నారు. తల్లుల కీర్తిని ప్రపంచానికి చాటేలా కవరేజ్ చేసిన మీడియా సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మేడారంలో క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేసిన అధికారులందరికీ అభినందనలు హైదరాబాదులో జరిగే క్యాబినెట్ సమావేశాన్ని అడవిలోకి తీసుకొచ్చి ఏర్పాట్లు చేశాము అన్నారు. కేవలం క్యాబినెట్ సమావేశమే కాదు రాత్రి సీఎంగారి కుటుంబం, మంత్రుల కుటుంబాలు ఇక్కడ బసచేశాయి రెండు రోజులపాటు ఇక్కడ యావత్ క్యాబినెట్ ఉండడం, క్యాబినెట్ సమావేశాన్ని ఇక్కడే ఏర్పాటు చేసి పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రకటించడం ములుగుకు గర్వకారణం అన్నారు. క్యాబినెట్ సమావేశాన్ని సక్సెస్ చేసిన అధికార యంత్రంగా అందరికీ అభినందనలు తెలిపారు. అటెండర్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకు, హోంగార్డుల నుండి డీజెపి వరకు.. కష్టపడి పనిచేసి క్యాబినెట్ సమావేశాన్ని, సీఎం పర్యటనను విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నిన్న క్యాబినెట్ సమావేశం, నేడు గద్దెల ప్రాంగణ ప్రారంభోత్సవం, సీఎం మంత్రుల దర్శనాల సందర్భంగా ఎక్కడ ఎలాంటి చిన్న లోపల లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ కీర్తి స్ఫూర్తి నీ నింపుకొని మహిళలు ఎన్నో విజయాలు సాధించేందుకు సీఎంతో పాటుగా పెద్ద ఎత్తున మహిళలకు దర్శనాలు. చేయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని మేము స్వాగతిస్తాం

◆ కానీ ప్రజలకు ఉపయోగ లేని అనారోగ్యానికి గురి అయ్యే వాటిని మేము వ్యతిరేకిస్తాం
◆ కాంగ్రెస్ పార్టీ నాయకుల తప్పుడు ప్రచారాన్ని మానుకోండి
◆ ప్రజా సేవ చేసే కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు పైనిందలేస్తే సహించేది లేదు



**ఏటూర్ నాగారం జనవరి 19 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం గ్రామంలోని డ్రైనేజీలు సిసి రోడ్లు కాంట్రాక్టర్లు వేయడానికి వస్తే బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు ఏటూర్ నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు అడ్డుకున్నారు అని తప్పుడు ప్రచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేయటాన్ని ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య వార్డు మెంబర్లు ఖండించారు. మండల కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశంలో వారు మాట్లాడుతూ ఖలీల్ మెడికల్ స్టోర్ నుండి ఓడ వాడ వరకు బిఆరచవతీతీచస్ పార్టీ అధికారంలో ఉండగానే వర్కు శాంక్షన్ అయింది అప్పుడు ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో టెండర్లు జరగలేదు అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలి సిసి రోడ్లు వేయటానికి మేము వ్యతిరేకం కాదు డ్రైనేజీలో ఉన్న లోప భూయిష్టమైన విషయాన్ని మేము ఎత్తిచూపుతున్నాం ప్రజల ఆరోగ్య రీత్యా దోమలు చెత్తాచెదారం నిండా వద్దనే కారణంతోనే మేము లోపాలని ఎత్తిచూపుతున్నాం కానీ సీసీ రోడ్లు అడ్డుకోలేదు అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రహించాలి అభివృద్ధి చేయడానికి మేము స్వాగతం కానీ ఇప్పటికే గ్రామంలో కట్టిన డ్రైనేజీలో మురుగినీటితో చెత్తాచెదారంతో నిండిపోయి అనేక రోగాల బారిన పడటం అనేది మనం ప్రతి డ్రైనేజీ విషయంలో చూస్తున్నాం కాబట్టి డ్రైనేజీలోని వాటర్ ని ఏ విధంగా బయటికి పంపిస్తామని మార్గాన్ని ప్రజలకు చూపించాల్సిన అవసరం కూడా సదరు కాంట్రాక్టర్ మీద ప్రభుత్వం మీద ఉందనే సందర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం వర్క్ జరిగే ప్రాంతంలోని అక్కడున్న ప్రజలను ఒకసారి కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చి అడిగితే తెలుస్తుంది ప్రజలు పడే బాధలు ప్రతి గడప ప్రతి ఇంటికి ప్రతి రోడ్డును క్షుణ్ణంగా మా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో తిరిగి మానిటరింగ్ చేస్తున్నప్పుడు ప్రజలు మాకు అనేక విషయాలను మా దృష్టికి తీసుకువస్తూ మాకు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి ప్రజల అవసరాల రీతిని ప్రజల ఆరోగ్యన్ని కాపాడనే లక్ష్యంతో మా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మేము కట్టుబడి ఉన్నాం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీకు చేతనైతే గ్రామ ప్రజలకు ఉపయోగపడే వాటికి సహకరించండి ప్రజలతో మమేకమై అభివృద్ధి చేసి చూపిద్దాం అంతేకానీ చౌకబారు విమర్శలు మానుకోండి కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఈ డ్రైనేజీల విషయాన్ని కాంట్రాక్టర్ ఇంజనీర్లతో కలెక్టర్ తో కూడా మాట్లాడి ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో ప్రజల ఆరోగ్యనికి ఏది అవసరమో కొన్ని పద్ధతులు సూచించడం జరిగింది కానీ ఏ కాంట్రాక్టర్లను ఏ వర్క్‌లను మేము ఆపమని బెదిరించలేదని ప్రజలకు ఉపయోగపడే వాటినే చెయ్యాలనేది మేము సూచించటం జరిగినది అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేయటం మానుకోవాలని ఈ సందర్భంగా బిఆరచవతీతీచస్ పార్టీ ఉపసర్పంచ్. వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ పార్టీ ఏటూరు నాగారం ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య వార్డు మెంబర్లు బిఆరచవతీతీచస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత.. మనందరి బాధ్యత

• నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట



**హసన్‌పర్తి, జనవరి-19(ప్రజాజ్యోతి) :** ప్రాణాలకంటే విలువైనది మరేదీ లేదని, వాహనదారులు రవాణా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామం, రాధిక ఆసుపత్రి చౌరస్తా వద్ద రవాణా, ప్రాంతీయ రవాణా శాఖ, పౌర పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత అధిక వేగంతో వాహనాలు నడిపి అమూల్యమైన ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. జరిమానాల భయంతో కాకుండా, తమ భద్రత కోసమే నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు.

**అప్రమత్తతే రక్ష :** రవాణా, ప్రాంతీయ రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు అప్పగించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. రాధిక ఆసుపత్రి చౌరస్తా వంటి రద్దీ ప్రాంతాల్లో వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తప్పు దారుల్లో ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సహాయ పోలీసు కమిషనర్ నర్సింగారావు, ట్రాఫిక్ సహాయ పోలీసు కమిషనర్ టి. సత్యనారాయణ, ఉప రవాణా కమిషనర్ సురేష్ రెడ్డి, హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి, కేయూ సర్కిల్ ఇన్?స్పెక్టర్ రవికుమార్, మోటారు వాహన పరిశీలకుడు వేణుగోపాల్ రెడ్డిలతో పాటు ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు, పౌర పోలీసులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**హసన్‌పర్తి, జనవరి-19(ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'ప్రాణాలతో చేరుదాం' ఉద్యమంలో భాగంగా హసన్?పర్తి పోలీస్?స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువు ప్రాంతంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఈ ప్రాంతంలో ఎస్?ఐ రవి, సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు, నిత్యం ప్రయాణించే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఆటో, కార్ డ్రైవర్లకు రోడ్డు నియమాల పాటింపు, భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వేగ నియంత్రణ, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# జిల్లాలో పర్యటించిన మంత్రి పొన్నం

– పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం రోజున రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు.భూపాలపల్లి మున్సిపాలిటీలోని 5, 6, 7 మరియు 26వ వార్డులలో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులకు, మహిళా సంఘాలకు కోటి రూపాయలు బ్యాంకు లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు అలాగే పురపాలక పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువులు నివాసాల్లోకి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నందున ప్రజల రక్షణకు 3 కోట్ల రూపాయల వ్యయంతో పటిష్టమైన రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రభుత్వానికి మహిళల పట్ల అపారమైన గౌరవం ఉందని తాము అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు.పురపాలక సంఘ పరిధిలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరెలు ఇస్తామన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు అర్హత ఆధారంగానే ఇస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, పెంట్రోల్ బంకులు ఇస్తున్నామని తెలిపారు. అన్ని కులాల వారికి మున్సిపల్ పరిధిలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేస్తామన్నారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చుట్టూ అడవి ఉందని అడవి జంతువులు కాలనీలోనికి ప్రవేసించి ప్రజలను బయ బ్రాంతులకు గురి చేసేవని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు రక్షణ గోడ లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఈ రక్షణ గోడ నిర్మాణం వల్ల అడవి జంతువుల నుండి రక్షణ ఉంటుందని తెలిపారు. లక్ష జనాభా ఉన్న భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులలో సిసి రోడ్లు, మరుగు కాలువలు నిర్మాణం, అన్ని కులాలవారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వాసుపత్రిలో 155 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఎం 14 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి పనులు చేస్తున్నామని, 48 లక్షలుతో వెంటిలేటర్లు ఏర్పాటు చేసామని, ఒక కోటి 10 లక్షలతో సింగరేణిలో సిటీస్కాన్ యంత్రం, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మూడు కోట్ల 44 లక్షలతో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామన్నారు. 12 కోట్ల హెచ్డి ఎఫ్సి సి ఎస్ ఆర్ నిధులతో ఎం ఆర్ ఐ ఏర్పాటు చేసేసినట్లు తెలిపారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గాంధీ నగర్ వద్ద 60 ఎకరాల్లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.తన హయాంలో అభివృద్ధి చేయకపోతే రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగనని ఆయన స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి వార్డుకు 20 చొప్పున 600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోటి రూపాయలు బ్యాంక్ లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి, కాటారం డివిజన్ల లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ మహిళల సంఘాల ద్వారా కుట్టిస్తున్నామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మెప్మా పిడి రాజేశ్వరి, ఎంపీడిఓ తరుణ్ ప్రసాద్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనానికి పల్లె పునాది

## గ్రామపంచాయతీలో నర్సరీ ఏర్పాటుకు ముగ్గు పోసి ప్రారంభించిన సర్పంచులు

తుంగతుర్తి, జనవరి 19(ప్రజాజ్యోతి): గ్రామాన్ని హరితమయం చేయాలనే సంకల్పంతో గ్రామపంచాయతీలలో నర్సరీ ఏర్పాటుకు సర్పంచులు శుభారంభం చేశారు. ఈ





సందర్భంగా సోమవారం మండల పరిధిలోని వెంపటి, రావులపల్లి గ్రామాల్లో సర్పంచ్ లు తప్పట్ల ఎల్లయ్య, చింతకుంట్ల మనోజ్ సంప్రదాయబద్ధంగా ముగ్గు పోసి నర్సరీని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో మొక్కల పెంపకం పెరిగి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని సర్పంచులు తెలిపారు. భవిష్యత్తులో ప్రతి ఇంటికీ మొక్క అందించాలనే లక్ష్యంతో ఈ నర్సరీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# మోత్కూరు లో ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామెల్

మోత్కూర్ జనవరి 19 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎల్.ఎన్. గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక



క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇంద్ర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు మందుల సామేలు, తమ చేతుల మీదుగా మోత్కూర్ ప్రజాజ్యోతి విలేకరి చింతల నర్సయ్య ఆవిష్కరించిన క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా పనులు ప్రారంభించిన నాయకులు

పాలకవీడు, జనవరి 19(ప్రజా జ్యోతి): పాలకవీడు మండలం జానపహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా భారీ నీటిపా



రుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన అభివృద్ధి నిధులతో పనులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు స్థానిక సర్పంచ్ భూక్యా చరణ్ సింగ్ లు మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసి మాలోత్ మోతీలాల్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతోనే గతంలో కోట్ల రూపాయలు నిధులతో దర్గా వద్ద అభివృద్ధి చేశామని ఇప్పుడు కూడా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన అభివృద్ధి నిధులతో పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నీమానాయక్, కవితకిరణ్ , సైద నాయక్, మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు మీసాల ఉపేందర్, దర్గా ముజావర్ జానీ,నాయకులు వెచ్చాల శ్రీకాంత్,భూక్యా నాగరాజు, రాము sk సైదులు మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో కొత్త విద్యార్థుల ప్రవేశానికి ఆహ్వానం

భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి):



మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు, అలాగే 7వ నుండి 10వ తరగతి ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ సోమవారం ప్రకటించిన ప్రకారం, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న నిర్వహించబడుతుంది. ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, 7వ–10వ తరగతి ఖాళీ సీట్ల పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఉంటుంది. పరీక్ష ఆబ్జెక్టివ్ బహుళ ఎంపిక ప్రశ్నల విధానంలో ఉంటుంది. అర్హత కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 28వ తేదీ వరకు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా www.tgms.telangana.gov.in వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# 650 ఇండ్ల బ్లాక్‌లిస్ట్ ఎత్తివేయాలి

## ఎమ్మార్వోకు బీజేపీ మోత్కూర్ పట్టణ శాఖ వినతిపత్రం అందజేత

మోత్కూరు జనవరి 19 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్



మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షురాలు, చాడ మంజులారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మోత్కూర్ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా కాలనీ, ఇందిరానగర్, గాంధీనగర్, రాజన్నగూడెం, వడ్డెర కాలనీ, కొండాపురం జామచెట్ల భాయి ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సుమారు 650 ఇండ్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చడం అన్యాయమని వారు పేర్కొన్నారు. తమ సొంత పట్టా భూముల్లో ఇల్లు నిర్మించుకున్న వారితో పాటు, పట్టాదారుల నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ప్రైవేట్ భూములపై ఉన్న ఇండ్లను కూడా ప్రభుత్వం భూములుగా చూపుతూ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. ఈ సమస్యపై ఇన్ని రోజులుగా ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. తక్షణమే బ్లాక్‌లిస్ట్ తొలగించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బాధితుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం దీనికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు సభ్యులు కొనతం నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, ఎడ్ల రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, ఆరే శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్యపు సత్యనారాయణ, చేకూరి మల్లేష్, ఎం. తిరుమలేష్, తీగల శ్రీధర్ గౌడ్, బీసు మధు, వనం రేణుక, వంగాల శ్రీనివాస్, బద్దం మహేందర్ రెడ్డి, బసవ శివ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం చేయూత

## స్వయం సహకార సంఘాల మహిళల కోసం ఇందిరమ్మ భవనం

## ఆర్టీసీ బస్టాండ్ లో మహిళ పెట్రోల్ బంక్ ఏర్పాటు : ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## 4.23కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ, జనవరి 19,( ప్రజాజ్యోతి ): ఆర్థికంగా,సామాజికంగా మహిళలను బలోపేతం చేసి మహిళ సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). మిర్యాలగూడ పట్టణంలోని మినీ రవీంద్రభారతిలో సోమవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ( మెప్మా ) ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద 1330 స్వయం సహకార సంఘాలకు 4 కోట్ల 23 లక్షల 81 వేల రూపాయల వడ్డీ రహిత రుణాల చెక్కులను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ లతో కలిసి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు,మహిళా సంక్షేమ ప్రభుత్వం అని ముఖ్యంగా మహిళలు అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఇప్పటికే అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ, నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ప్రతి మహిళకు ఇంటి పెద్దన్నగా తాను అండగా ఉంటానన్నారు.

స్వయం సహకార సంఘాల మహిళల కోసం ఇందిరమ్మ పేరుతో ప్రభుత్వ భూమిలో భవనాన్ని నిర్మిస్తామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మిర్యాలగూడ బస్టాండ్ ని డిజిటల్ బస్టాండ్ గా తీర్చిదిద్దేందుకు సన్నా హాలు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ మేరకు మంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారని తెలిపారు. బస్టాండ్ ఎదురుగా






ప్రభుత్వ స్థలంలో మహిళల కోసం ప్రత్యేక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. వేలాదిగా తరలివచ్చిన మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటం ఆత్మీయ సోదరీమణులతో పాల్గొన్నంత సంతోషంగా ఉందన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఇ వెంకన్న, డి ఏ ఓ, మిర్యాలగూడ ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ, మెప్మా అధికారి బక్కయ్య, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నిరసన

గుండాల, జనవరి 19 (ప్రజా జ్యోతి): గుండాల మండల కేంద్రంలో



భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో రైతు భరోసా, కౌలు రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయకపోవడంపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అమలు విషయంలో మాత్రం మొండిచేయి చూపుతోందని విమర్శించారు. రైతులు అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి మండల ప్రభాకర్, గుజ్జ సోమ నరసయ్య, మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, బుక్క చంద్రశేఖర్, మండల కార్యదర్శి కుక్కల కృష్ణ పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు యమగాని బాలయ్య, ముత్యం సోమయ్య, ఆవుల సాయి తేజ, రొయ్యల ఉపేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు, ఇమ్మడి నాగరాజు, పాపయ్య తదితరులు హాజరయ్యారు.అనంతరం శక్తి కేంద్రం ఎలిమినేటి ఎల్లయ్య, అంబాల శక్తి కేంద్రం ఇంచార్జ్ కిషోర్ పాల్గొన్నారు.రైతు భరోసా సహా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

# ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులపై దాడులు

## కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

మునగాల, జనవరి 18 (ప్రజా జ్యోతి): మునగాల మండలం మాధవరం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మున్నా లింగయ్య ఘన విజయం సాధించడంతో పాటు గ్రామ సర్పంచ్ స్థానం కూడా బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని జీర్ణించుకోలేక



ప్రత్యర్థులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల లింగయ్య తమ పశువుల కోసం సేకరించుకున్న గడ్డివామును గుర్తుతెలియని వ్యక్తులు రెండు రోజుల క్రితం పెట్రోల్ పోసి దగ్ధం చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సోమవారం దగ్ధమైన గడ్డివామును పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించడంతో ప్రత్యర్థులు ఓటమిని జీర్ణించుకోలేక గ్రామాల్లో దాడులు, ఆస్తి నష్టం, కార్యకర్తలపై వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతోనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని, పోలీసులు కూడా నిందితులను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకు గడ్డివాము దగ్ధం ఘటనలో నిందితులను గుర్తించకపోవడం అనుమానాలకు తావిస్తోందని, వెంటనే పోలీసులు స్పందించి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా నిలవాలి

## సీఐ వెంకటేశ్వర్లు

## మోత్కూరు పోలీస్ స్టేషన్‌లో 'ప్రజా జ్యోతి' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు, జనవరి 19 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ప్రజా జ్యోతి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర




క్యాలెండర్‌ను మోత్కూరు సీఐ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా నిలవాలని అన్నారు. నిర్భయంగా నిజాలను వెలికితీస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాదరణ ఉంటుందని తెలిపారు. కొద్ది కాలంలోనే ప్రజా జ్యోతి పత్రిక ప్రజల్లో మంచి గుర్తింపు సాధించిందని ప్రశంసించారు. ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, అధికారులను మరియు ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణను మరింతగా పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ చింతల నర్సయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికఅభివృద్ధికి పెద్ద చెరువులో లక్ష రొయ్య పిల్లల విడుదల

మోత్కూరు జనవరి 19 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పాలడుగు



గ్రామ పరిధిలో ఉన్న పెద్ద చెరువులో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన లక్ష రొయ్య పిల్లలను విడుదల చేశారు. సర్పంచ్ అంతటి భగవంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో దోహదపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. లక్ష రొయ్య పిల్లలను మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు, ఉపసర్పంచ్ దడిపెల్లి సైదులు, పంచాయతీ కార్యదర్శి రాజ రామ్ ఉపఅధ్యక్షులు వెండి యాదగిరి, నారాయణ నారాయణ కేశవన గణేష్ పిట్టల శంకరయ్య, నరేష్ బరిగల సూర్యనారాయణ,వెండి లక్ష్మణ్ నాగరాజు మోత్కూర్ చిటికలయ్య,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం సమక్షంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్‌లో చేరిక

భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీలోని 12వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవరాయ కుమార్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ మాట్లాడుతూ కొత్త సభ్యుల చేరిక పార్టీ



అభివృద్ధికి, స్థానిక ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి సహాయపడుతుందని అన్నారు. దేవరాయ కుమార్ కు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### దర్యాపూర్, మహంతం అండర్
## బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలి
రైల్వే అధికారులకు రాంపూర్ ఉపసర్పంచ్ సురేష్ వినతి



**బోధన్ జనవరి 19(ప్రజాజ్యోతి)** నవీపేట్ మండలంలోని దర్యాపూర్, మహంతం గేట్ల వద్ద నిలిచిపోయిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించాలని రాంపూర్ ఉపసర్పంచ్ గుత్తికొండ సురేష్ రైల్వే సేఫ్టీ కమిషనర్ మాధవీ, డీఆర్ ఎం సంతోష్ కుమార్ వర్మలను కోరారు. ఈ మేరకు ఆయన వారికి వినతి పత్రం అందజేశారు. డబ్లింగ్ పనులు పూర్తైన నేపథ్యంలో వాటిని పరిశీలించేందుకు సిబ్బందితో కలిసి నవీపేట్ రైల్వే స్టేషన్ కు వచ్చిన కమిషనర్ మాధవీని స్థానిక ప్రజలతో కలిసి ఉపసర్పంచ్ సురేష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సురేష్ మాట్లాడుతూ దర్యాపూర్, మహంతం అండర్ బ్రిడ్జి పనులు మందకొడిగా సాగడం, కొంతకాలంగా పూర్తిగా నిలిచిపోవడం వల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అండర్ బ్రిడ్జి పనులు నిలిచిపోవడంతో దాదాపు 17 గ్రామాలకు చెందిన ప్రజలతో పాటు వందలాది మంది రైతులు రాకపోకల సమస్యతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అండర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగోని సాయి తేజ, జయ్ సింగ్, రాయుడు, యువకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా
## నిధులు వెంటనే విడుదల చేయాలి
ఐక్య రైతు సంఘం డిమాండ్




**బోధన్ జనవరి 19 (ప్రజాజ్యోతి)** యాసంగి సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఎడపల్లి కార్యాలయంలో ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టాల్సి వస్తోందని తెలిపారు. ప్రభుత్వం పంట సాయం అందిస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే కౌలు రైతులు, చిన్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కొనసాగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, బోధన్ డివిజన్ నాయకులు సుల్తాన్ సాయిలు, పట్నం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రౌడీ షీటర్
## ఫిద్దుకు జిల్లా బహిష్కరణ

**నిజామాబాద్ రూరల్ జనవరి, 19 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ మహమూద్ బేగ్ ఏ ఫిద్దుకు జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన తీవ్రమైన నేరాలలో ఫిద్దు నిందితుడిగా ఉండటంతో పాటు ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాడని



పేర్కొన్నారు. గతంలో మర్డర్ కేసు సహా హత్యాయత్నం, దాడులు, మోసం, ఆయుధాల చట్టం తదితర అనేక కేసుల్లో అతడిపై అభియోగాలు ఉన్నాయని వెల్లడించారు. నేర కార్యకలాపాలను నిరోధించేందుకు ప్రజల శాంతి భద్రతల దృష్ట్యా ఫిద్దును నిజామాబాద్ జిల్లా నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఐదవ టౌన్ పోలీసులు సంబంధిత ఉత్తర్వులను ఫిద్దుకు అందజేశారు.

### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర
## బ్రహ్మోత్సవాల గోడ ప్రతుల ఆవిష్కరణ



**బోధన్ జనవరి 19 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ లోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం జాతర బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గింజుపల్లి వేణు మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలను భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనురాధ గౌడ్, ఉపసర్పంచ్ అగోల్ల కృష్ణ, రాధాకిషన్ గౌడ్, వార్డు సభ్యులు ఎలమల మురళి, క్రాంతి, గ్రామ ప్రముఖులు విజయ్ గౌడ్, ఉప్పు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 33 ఫిర్యాదుల స్వీకరణ
– పోలీస్ కమిషనర్ సాయి చైతన్య







**నిజామాబాద్ రూరల్: జనవరి, 19 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., ప్రజల నుంచి 33 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారుల సమస్యలను కమిషనర్ శ్రద్ధగా విని, వాటిని చట్టప్రకారం తక్షణమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆయా ఫిర్యాదుల పరిష్కార స్థితిపై సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్ ఐలు, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి మార్గదర్శకాలు అందించారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, మూడో వ్యక్తుల జోక్యం లేదా పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజలతో పోలీసులు మరింత సన్నిహితంగా ఉండి, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా నేరుగా స్వీకరించి పరిష్కరిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.

# ప్రజల సేవలో సర్పంచులు మమేకం కావాలి
– నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో వెల్లడి





**ఇందల్వాయి జనవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ )** ఇందల్వాయి మండల నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చే విధంగా కృషి చేయాలని ఇందల్వాయి ఎంపీడీవో అనంతరావు సూచించారు, ప్రజల సేవలో సర్పంచ్లు మమేకం అయినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు, ప్రజలకు సేవ చేసే భాగ్యం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు దక్కడం ఎంతో గర్వంగా ఉందని, ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు, నూతనంగా నియమితులైన సర్పంచులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తాసిల్దార్ వెంకట్రావు సూచించారు, ప్రతి ఒక్కరూ ప్రజా సేవకు అంకితం కావాలన్నారు, నేటి సర్పంచులే రేపటి ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రులు కావచ్చని జోష్యం చెప్పారు, అనంతరం ఆటవి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ మాట్లాడుతూ అటవీ భూములు అన్యక్రాంతం కాకుండా నూతన సర్పంచులు ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు, అడవి సంపద ప్రతి ఒక్కరి సంపదగా ప్రజలు భావించాలన్నారు, అప్పుడే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని వర్షాలు సమృద్ధిగా పడతాయని అధికారి రవి మోహన్ బట్ పేర్కొన్నారు, నూతనంగా గెలిచినటువంటి సర్పంచ్లకు ఈ సందర్భంగా ఘన స్వాగతం పలికిన అనంతరం, అందరికీ మండల అభివృద్ధి అధికారి అనంతరావు, తాసిల్దార్ వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు, అనంతరం సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో అధికారులకు ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ నాయక్, గణేష్ నాయక్, రోహిత్ గౌడ్, సంగీత దిలీప్, సుజాత శేఖర్, లోకని గంగమణి గంగారాం, ఆరిటి రఘు, శిరీష మైపాల్ నాయక్, పాల్తే రాజు, లావుడియా గంగాధర్ నాయక్, పాటు ఉపసర్పంచ్లు, పంచాయితీ కార్యదర్శులు, ఏపీఎం సునీత, మిషన్ భగీరథ ఏఈ దీప్ చాంద్, తదితరులు పాల్గొన్నారు

### కత్తితో బెదిరించి పుస్తెల
# తాడు దోపిడీ చేసిన అంతరాష్ట్ర నిందితుడి అరెస్ట్
– నిందితుడి నుండి బైక్, కత్తి మొబైల్ స్వాధీనం – రిమాండ్‌కు తరలింపు
– సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కేసు ఛేదించిన బీర్కూర్ పోలీసులు
– బాన్సువాడ డిఎస్పీ విఠల్ రెడ్డి కేసు వివరాలు వెల్లడి



**బాన్సువాడ ఆర్ సి జనవరి 19 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళను కత్తితో బెదిరించి బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన అంతరాష్ట్ర నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలను బాన్సువాడ డిఎస్పీ బి. విఠల్ రెడ్డి వెల్లడించారు. తేదీ 02.12.2025 నాడు బీర్కూర్ మండలం బారంగేడ్గి గ్రామానికి చెందిన బోయి అనూషబాయి మార్కెట్ ముగించుకుని ఇంటికి వెళ్తుండగా, ఒక గుర్తుతెలియని వ్యక్తి బైక్ పై వచ్చి లిఫ్ట్ ఇస్తానని నమ్మించి ఆమెను ఎక్కించుకున్నాడు. భైరపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో బైక్ ఆపి, తన వద్ద ఉన్న కత్తిని చూపి చంపుతానని బెదిరించాడు. ఆమె మెడలోని పుస్తెల తాడు, బంగారు గుండ్లు మరియు కెంపులను బలవంతంగా లాక్కొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బీర్కూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, బాన్సువాడ డిఎస్పీ పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు (సి సి ఎస్ టీం, బాన్సువాడ రూరల్ సీఐ టీం, బీర్కూర్ ఎస్ ఐ టీం) దర్యాప్తు చేపట్టాయి. ఘటనా స్థలంలోని సీసీ కెమెరాల ఫుటేజీని నిశితంగా విశ్లేషించి, నిందితుడు ఉపయోగించిన ద్విచక్ర వాహన నంబర్ లోని కొన్ని అంకెలను గుర్తించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడి కదలికలపై నిఘా ఉంచారు. తేదీ 18.01.2026 నాడు బీర్కూర్ కమాన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి పారిపోతున్న నిందితుడిని బీర్కూర్ ఎస్ ఐ మరియు సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడు వివరాలు: హెగ్డేలే హన్మంత్ విఠల్ వా/శీ విఠల్ నివాసం: షెల్గావ్, డెగ్లూర్, నాందేడ్ జిల్లా (మహారాష్ట్ర). నేరానికి వాడిన ద్విచక్ర వాహనం, కత్తి, మఫ్లర్ మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారుసీసీ కెమెరాల సహాయంతో, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతరాష్ట్ర నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన బాన్సువాడ రూరల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, బీర్కూర్ ఎస్ ఐ ఎం. మహేందర్ మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

### తహసీల్దార్‌ని సన్మానించిన
## లయన్స్ క్లబ్ సభ్యులు



**బాన్సువాడ ఆర్ సి జనవరి 19(ప్రజా జ్యోతి)** భీర్కూర్ మండల కేంద్రంలో ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సవాయి సింగ్‌ని లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్, ట్రిజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, లయన్స్ సీనియర్ సభ్యులు మేకల విఠల్, కిషోర్ దాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్, ట్రిజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, లయన్స్ సీనియర్ సభ్యులు మేకల విఠల్, కిషోర్ దాస్ పాల్గొన్నారు.

## శాంతి మార్గమే శరణ్యం
– యుద్ధంపై విద్యార్థి అభిమన్యు ప్రాజెక్టును ప్రశంసించిన జిల్లా ఎస్పీ
– యుద్ధం వద్దు.. శాంతి ముద్దు: ఏడవ తరగతి విద్యార్థి అభిమన్యు ఆశయం!

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 19. (ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలం మద్రి తండాకు చెందిన సబావత్ సదర్ నాయక్ కుమారుడు అభిమన్యు, ప్రస్తుతం కొంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. లోకం నలుమూలల జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న ఈ చిన్నారి మనస్సు, రష్యా--ఉక్రెయిన్ యుద్ధం సృష్టిస్తున్న విధ్వంసాన్ని చూసి చలించిపోయింది. ఎక్కడో జరుగుతున్న యుద్ధం వల్ల వేలాది మంది ప్రాణాలు



కోల్పోవడం, లక్షలాది మంది నిరాశ్రయులవ్వడం ఆ బాలుడిని తీవ్రంగా ఆలోచింపజేసింది. ఇదే విషయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో అభిమన్యు మనుషుల మనసుని సైతం కరిగించే ప్రాజెక్టును కళ్లకు కట్టినట్లుగా సిద్ధం చేశాడు. యుద్ధం వల్ల కలిగే నష్టాలను, ప్రపంచానికి శాంతి ఎంత అవసరమో వివరిస్తూ తను రూపొందించిన ఆ ప్రాజెక్టును తన తండ్రి సదర్ నాయక్ తో కలిసి జిల్లా ఎస్పీ కి వివరించాడు. చిన్న వయసులోనే ప్రపంచ శాంతి పట్ల అభిమన్యు చూపిస్తున్న తపనను చూసి జిల్లా ఎస్పీ ముగ్ధులయ్యారు. బాలుడు సిద్ధం చేసిన ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి, అతని మాటలను ఎంతో శ్రద్ధగా విన్న ఎస్పీ, “నీ ఆలోచనలు సమాజానికి ఒక దిక్సూచి వంటివి” అంటూ మనస్ఫూర్తిగా అభినందించారు. అనంతరం అభిమన్యు ముద్దుగా అడిగిన ఆటోగ్రాఫ్ విన్నపాన్ని మన్నిస్తూ ఎస్పీ సంతకం చేసి ఆ బాలుడిని ప్రోత్సహించారు. యుద్ధంపై ఆవేదనతో మొదలై, ఉన్నతాధికారి అభినందనల వరకు సాగిన అభిమన్యు ప్రయాణం ప్రస్తుతం అందరికీ స్ఫూర్తినిస్తోంది.

### ప్రభుత్వ పాఠశాలలో
## సీఎం కప్ క్రీడా కార్యక్రమాల ప్రారంభం



**బోధన్ జనవరి 19 (ప్రజాజ్యోతి)** గ్రామీణ ప్రాంతాల యువత, విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా కార్యక్రమాలను సోమవారం ఎడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ముఖ్య అతిథిగా హాజరై క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దత్తాత్రి, ఎంపీడీఓ శంకర్, ఎస్ ఐ ముత్యాల రమ, ఉపసర్పంచ్ మచ్కురి గంగాధర్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### నాగపూర్ పాఠశాలలో
## యూనిఫామ్ పంపిణీ





**కమ్మర్‌పల్లి జనవరి 19, ప్రజాజ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం నాగపూర్ గ్రామంలోని పాఠశాల లో సోమవారం రోజున విద్యార్థులకు యూనిఫామ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంపదండి అశోక్, కార్యదర్శి సంధ్య, ఉప సర్పంచ్ లింగాల శశిధర్‌లతో పాటు వీడీసీ అశోక్, వార్డు సభ్యులు బరిసి సురేష్, చిడబోయిన మధు, రసకొండ దేవేందర్, మామిడి ఆమని, ఈర్నాల లక్ష్మి, రాథోడ్ జ్యోతి పాల్గొన్నారు.

## ప్రజావాణికి 75 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 19. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో 75 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డిఓ వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ ధర్మతేజ



**బాన్సువాడ ఆర్ సి జనవరి 19 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండల కేంద్రంలో సర్పంచ్ ధర్మతేజ ప్రజా జ్యోతి క్యాలెండరు ను ఆవిష్కరించారు అనంతరం సర్పంచ్ ధర్మ తేజ మాట్లాడుతూ ప్రజా జ్యోతిలో వార్తలని ఎప్పటికీ అప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలను చూర గొంటుందన్నారు. ఇకముందు కూడా రాజకీయాలకతీతంగా వార్త సేకరణ మరియు నిజాన్ని నిర్భయంగా ముందుకు తీసుకుపోవాలని ప్రజా జ్యోతి బాన్సువాడ ఆర్ సి రవికుమార్ ను అభినందించారు.

# పొగాకు వద్దు.. ఆరోగ్యమే ముద్దు..

– వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
– ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య





**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 19** పొగాకు రహిత యువత ప్రచారంలో భాగంగా మెడికల్ డిపార్ట్మెంట్, మెదక్ సైకాలజిస్ట్ పి దుర్గ మరియు సోషల్ వర్కర్ సురేష్ కుమార్ లు సోమవారం వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పొగాకు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీలు, తంబాకు, సిగరెట్, జార్దా, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదకర రోగాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. నికోటిన్ వంటి మత్తు పదార్థాల వల్ల శరీరంలోని వివిధ భాగాలకు క్యాన్సర్ ఎలా వస్తుందో చార్ట్ ల సహాయంతో సులభంగా వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారంపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఇంటి వద్ద తయారయ్యే పోషకాహారం తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని తెలిపారు. శరీర ఆరోగ్యంతో పాటు మత్తు పదార్థాల వల్ల మానసిక ఆరోగ్యంపై పడే ప్రభావాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు అర్చన, జయసుధ, వెంకటస్వామి, నర్సింహారెడ్డి, శ్రీనివాసరావు, అమూల్య, సునీత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పార్వతీ సిద్దిరామేశ్వర స్వామి

# దేవాలయం దశమ వార్షికోత్సవానికి రండి

– మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**హవేలి ఘనపూర్ (ప్రజా జ్యోతి ) జనవరి 19** మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండల పరిధిలోని వాడి గ్రామంలో ఈనెల 30వ తేదీన శుక్రవారం రోజున నిర్వహించే శ్రీశ్రీశ్రీ పార్వతి సిద్ధిరామేశ్వర స్వామి వారి దేవాలయ దశమ వార్షికోత్సవానికి రావాల్సిందిగా మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆరచవతీతీచస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి గారిని వారి నివాసం హైదరాబాద్ కొంపల్లిలో సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన శుభపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ దశమ వార్షికోత్సవానికి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త బృందం సభ్యులు మల్లయ్య, నర్సింలు, రాజులు, మహేందర్, దుర్గయ్య రవి తదితరులు ఉన్నారు.

# పదవతరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

– స్పీడప్‌గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరగాలి
– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి) జనవరి 19:** పాపన్నపేట మరలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు సేలబస్ ఎంత వరకు అయింది? ఎలా చదువుతు న్నారు? హాజరు ఎలా ఉంది ? అని అడిగారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండి చదువుకోవాలని విద్యార్థు లకు సూచించారు. అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ,విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుం డా రావాలన్నారు. విద్యార్థు లు ఏ సబ్జెక్టులలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించా రు. అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ... నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఉచిత ప్లాస్టిక్ సర్జరీ

# శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

– అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు కోరే శేఖర్




**దౌల్తాబాద్ , జనవరి 19:(ప్రజా జ్యోతి)** అఖిల రాజ్ ఫౌండేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ అమెరికా ప్లాస్టిక్ సర్జరీ వైద్యులచే ఉచితంగా నిర్వహించే ప్లాస్టిక్ సర్జరీ శిబిరం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కోరే శేఖర్ పిలుపునిచ్చారు. మండల పరిధిలో ముబారస్ పూర్ లో ఉచిత ప్లాస్టిక్ సర్జరీ గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల రాజ్ ఫౌండేషన్ ,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ అమెరికా ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల చేత ఉచిత సర్జరీ శిబిరం హైదరాబాద్ లో జనవరి 26 నుంచి ఫిబ్రవరి 4 వరకు డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ హాస్పిటల్, సీతారాం బాగ్, ఓల్డ్ మల్లేపల్లి, హైదరాబాద్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రహణ మొర్రి, కరెంట్ షాక్, అగ్ని ప్రమాదంలో కాలిన గాయాలు మరియు ఇతర కారణాలతో ఇబ్బంది పడుతున్న వారికి లక్షల ఖరీదైన సర్జరీ ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9949691182, 9908010610 ఫోన్ నంబర్ లో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని, పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు విజయ్, కర్ణాకర్,యాదగిరి, స్వామి,పాషా, పర్శరాములు, మహేష్, కెనిల్, నర్సిములు, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం ఎమ్మెల్యే ఎంపీ నిధులతోనే సాధ్యం

– గృహ జ్యోతితో ప్రజల కుటుంబాల్లో వెలుగులు – మాజీ సర్పంచ్ తనయుడు శివ కుమార్



**నారాయణఖేడ్ జనవరి 19 (ప్రజా జ్యోతి)** గ్రామ స్వరాజ్యం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ నిధులతోనే మయి కోడ్ గ్రామ అభివృద్ధి సాధ్యం అని గృహ జ్యోతితో ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని, మాజీ సర్పంచ్ తనయుడు బీరందర్ శివ కుమార్ సోమవారం తెలిపారు. సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని మయి కోడ్ గ్రామం లో గృహ జ్యోతి లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ జీరో బిల్లుల లేఖలను మాజీ సర్పంచ్ రేవప్ప తనయులు బిరందార్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సేరి సంగన్న,గంగయ్య స్వామి, అశోక్ పాటిల్,మంత్రి అనంత్, పండరి పటేల్, నాగేందర్ రావు, గాండ్ల రాజు కుమార్,మాజీ సర్పంచ్ చంద్రకాంత్,శేరి మారుతీ, కరెంట్ లైన్మెన్ సుధాకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గృహ జ్యోతి పథకం ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నదన్నారు ఈ నేపథ్యంలో నారాయణఖేడ్ మండలం చప్తా కే గ్రామంలో గృహజ్యోతి పథకానికి సంబంధించిన జీరో విద్యుత్ బిల్లుల లేఖలను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 52,82,489 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లుల రూపంలో ప్రభుత్వం సుమారు రూ. 3,593 కోట్లను భరిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్దిదారుల పేరుతో వ్యక్తిగత లేఖలు రాయడం, అధికారులు, నాయకులు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేయడం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నాయో ఈ చర్య స్పష్టం చేస్తోందని, ఇది ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతకు నిదర్శనమని వారు అభిప్రాయపడుతున్నారు. డిప్యూటీ సీఎం పేరుతో లేఖలు అందుకోవడం పట్ల వినియోగదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు.

# పల్లె పాలనపై పట్టు సాధించాలి

- నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి
- పల్లెల్లో సుపరిపాలన బాటలు దిశగా అడుగులు
- సర్పంచుల పని తీరుపై రాష్ట్రశీలో గ్రామాలకు గుర్తింపు
- గ్రామాల్లోని సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి
- పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలి
- నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం
- గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం
- గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ లే
- వార్డులలో ఓటు వేసిన వారి .ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలి
- కుల, మత, జాతి రాగద్వేశాలకు అతీతంగా పని చేయాలి
- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర
- నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 19:** మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..ఈ శిక్షణ కార్యక్రమం పాపన్నపేట,నర్సింగి,మెదక్ ,హవేలీఘనాపూర్ (4 ) మండలం లోని దాదాపు 100 మంది సర్పంచులకు 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని,ఈ శిక్షణ కార్యక్రమం లో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి,విపత్తుల సమయం లో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్ ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదల కు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు. మానవత్వ కోణం లో పని చేయాలనీ సూచిస్తు.....డిజిటల్ గవర్నెన్స్ కి దోహద పడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు. గ్రామాల్లోని సర్పంచు లు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలనీ,నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుందని,గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం అని వివరించారు. గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి – చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ దే అని అన్నారు. వార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలన్నారు. కుల ,మత ,జాతి రాగద్వేశాలు ఉండొద్దు అని,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. వివిధ శాఖల తో సమన్వయం చేసుకొని, రోడ్డు నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు. గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులమీద కావని స్వతంత్రంగా గుర్తులు కేటాయిపు ద్వారా జరగడం గ్రామాల్లో రాజకీయాలు ,గ్రూప్ తగాదాలు లేకుండా చూడడమే అన్నారు చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి,సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలన్నారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ,పిచ్చి మొక్కల తొలగింపు,వర్షాకాలంలో నీటి నిల్వ తొలగింపు,సీజనల్ అంటూ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలన్ని సర్పంచులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ పి రవీందర్, డి పి వో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ లు డి ఎల్ పి వో సురేష్, సాయిబాబా, ఎం పి డి ఓ లు చిన్న రెడ్డి, షాజీవోధీన్,తిరుపతి రెడ్డి,మోజామ్, మహిపాల్ రెడ్డి, ముజీబ్, సర్పంచ్లు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కాలువలు నిర్మించాలి

– యాసంగి పంటకు సాగునీరు అందించాలి
– పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్



**చిన్నకోదూరు, జనవరి19,(ప్రజా జ్యోతి):–** పెండింగ్ లో ఉన్న సాగునీటి కాలువల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి యాసంగి పంటకు సాగునీటిని విడుదల చేయాలని భారాస పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగనాయక సాగర్ ద్వారా గోదారి జలాలు పంటపొలాలకు అందించకుండా రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టులలో నీటిని నింపకుండా ఎండబెడుతున్నారని తద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. ఎమ్మెల్యే హరీష్ రావు గుర్తు చేస్తే తప్ప నీటిని వదలరా అంటూ విమర్శించారు. నామ్ కే వాస్తే జిల్లా పర్యటనలు చేస్తున్న మంత్రులు సాగునీటి కాలువల పై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే మేజర్ కాలువలు పూర్తి అయ్యాయని మిగిలిన మైనర్ కాలువల కోసం వెంటనే భూసేకరణ చేసి పంట పొలాలకు నీరందించే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో యూరియా కొరత ఎక్కడ లేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో రైతులను యాప్ లు,ఆఫీసుల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తొమ్మిది కోట్ల రూపాయలతో ఉన్న చంద్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఇంకా మొదలు కాలేదన్నారు. అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు తప్పితే ఇప్పటికీ రైతాంగం కోసం చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికీ రైతు బీమా ఊసే లేదని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయాలని కోరారు. చేప పిల్లల పంపిణీ చేసి మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని కోరారు. యూరియా, కరెంటు, సాగునీటి విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. యాసంగి పెట్టుబడి నిధులను రైతుల అకౌంట్లలో జమచేయాలని లేదంటే రైతుల పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకయ్య,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, గంగాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ ములకల కనకరాజు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, పార్టీ నాయకులు కొండం రవీందర్ రెడ్డి, కుంటయ్య, జంగిటి శ్రీనివాస్, వైకుంఠం, పోచయ్య, రేగుల దేవయ్య, రాజశేఖర్ రెడ్డి, భానుచందర్, రాజిరెడ్డి, ఆనంద్ తదితరులున్నారు.

### నూతన పంచాయతీ

# భవనానికి శంకుస్థాపన

– గ్రామ సర్పంచ్ రాము యాదవ్



**మనోహరాబాద్, జనవరి 19 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మహిళా సంఘం భవనానికి సోమవారం గ్రామ సర్పంచ్ రాము యాదవ్, శంకుస్థాపన చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ ఆర్ జి ఎస్ విధులతో గ్రామపంచాయతీ భవనం మహిళ సంగం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు సర్పంచ్ రాము యాదవ్ తెలిపారు. పంచాయతీ రాజ్ పేయి గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు రాధిక మధు యాదవ్, చాకలి సత్యనారాయణ, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### బాలవికాస స్వచ్ఛంద

# సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**హుస్నాబాద్, జనవరి 19 (ప్రజా జ్యోతి):–** బాలవికాస (బాలక్క) స్వచ్ఛంద సేవా సంస్థ కాజీపేట వారి ఆధ్వర్యంలో సోమవారం హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి సర్పంచ్ వెన్న స్వర్ణలత రాజు ను బాలవికాస వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కేడం లింగమూర్తి ఆత్మీయ సన్మానం చేశారు.. బాలవికాస సంస్థ హుస్నాబాద్ ఏరియా



కోఆర్డినేటర్ జ్యోతి, నిర్మల, శ్రీమతి సంస్థ కోసం తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ ని కోరారు. గ్రామంలోని సంస్థ ప్రతినిధుల తోకలిసి ఘనంగా సన్మానించడమైనది.



# పాపారాయుడు నగర్‌లో నిర్మిస్తున్న అక్రమ షెడ్లపై అధికారుల చర్యలు శూన్యం

• ప్రమాదాలు సంభవిస్తేనే అధికారులు చర్యలు తీసుకుంటారా..? • అక్రమ షెడ్ల నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారుల హస్తం ఉందంటున్న స్థానికులు • అక్రమ షెడ్లు వాణిజ్య, వ్యాపార కేంద్రాలుగా మర్చి సొమ్ము చేసుకుంటున్నారు • ప్రమాదకర అక్రమ షెడ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తక్షణమే చర్యలు తీసుకోవాలి

**కూకట్ పల్లి, జనవరి 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ప్రాంతాల్లో అనుమతి లేని అక్రమ షెడ్లు భారీగా పెరిగిపోతున్నాయి. జిహెచచవతీతీచంసి నిబంధనలకు విరుద్ధంగా షెడ్లను చేపడుతున్న నిర్మాణదారులపై సంబంధిత అధికార విభాగం చర్యలు చేపట్టకపోవడంతో ఎక్కడ చూసిన అక్రమశిల సంఖ్య పెరుగుతుంది. ఎప్పుడైనా ఎక్కడైనా అక్రమ షెడ్లలో ప్రమాదాలు సంభవించిన సమయంలో అన్ని విభాగాల అధికారులు వాలిపోయి అక్రమ షెడ్ల నిర్మాణాలు తప్పంటూ ఉపన్యాసాలు ఇస్తారు. అక్రమ షెడ్ల నిర్మాణాల సంఖ్య పెరగడంలో టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం పూర్తిస్థాయిలో ఉందని స్థానికులు తెలుపుతున్నారు. కుకట్ పల్లి డివిజన్‌లోని పాపారాయుడు నగర్, రామారావు నగర్‌లో కొనసాగుతున్న అనుమతి లేని అక్రమ షెడ్ల నిర్మాణాలు అందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ప్రజల ఫిర్యాదులను కనీసం పట్టించుకోకుండా విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వం ప్రమోషన్ల పేరుతో ఉద్యోగాలను మరింత భద్రత కల్పించడం ఆస్యాస్పదంగా ఉంది. ఒక్క సర్కిల్ లోనే అనుమతి లేని అక్రమ నిర్మాణాలను, అక్రమ షెడ్లను కట్టడి చేయలేని టౌన్ ప్లానింగ్ విభాగంలోని పక్క నియోజకవర్గమైన కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు సైతం అధికారిగా నియమించడం హాస్యాస్పదంగా ఉందని పలువురు వాపోతున్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ షెడ్లతో ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్న అందిన గాడికి దండుకుంటున్న అధికారుల సహకారంతో రోజురోజుకు షెడ్ల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి. పాపారాయుడు నగర్ లో అక్రమ షెడ్లలో ఇప్పటికే ఓ చికెన్ మార్ట్, వైన్స్, టీ స్టాల్ కొనసాగుతున్న కొత్తగా మరో అక్రమ షెడ్డు నిర్మాణంలో ఉంది. అక్రమ షెడ్లు వాణిజ్య వ్యాపార కేంద్రాలుగా తయారు కావడంతో ఏ సమయాన ఏ ప్రమాదం పొంచి ఉంటుందోనన్న భయాన్ని కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారాలు చేపడుతున్నారన్న ఫిర్యాదులను అందుకుంటున్న జిహెచచవతీతీచంసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం మానేసి వారి వద్ద అందిన గాడికి దండుకుంటూ అక్రమ షెడ్లకు అనుమతిని ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు మేలుకొని అనుమతి లేని ప్రమాదకర అక్రమ షెడ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కొత్త పాత అని తేడా లేకుండా నిబంధనలు ఉల్లంఘించిన షెడ్లను తక్షణమే తొలగించాలని పలువురు కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే సరైన చర్యలు తీసుకొని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించాలని వారు పేర్కొంటున్నారు.

# బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు



**బోయినపల్లి, జనవరి 19. (ప్రజా జ్యోతి) :** బోయినపల్లి న్యూస్ సిటీ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన అధ్యయనోత్సవాలు సోమవారం ఉదయం ఘనంగా ముగిశాయి. ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భాగంగా శనివారం ప్రారంభమైన అధ్యయనోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహ మధ్య ముగింపు పలికాయి. సోమవారం ఉదయం ద్రావిడ వేద పారాయణ సమాప్తి కార్యక్రమం, పరమపదోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై, అధ్యయనోత్సవాల్లో పాల్గొన్న పండితులను ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఆలయం 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వేడుకలలో భాగంగా రథయాత్రకు భక్తుడు సుమంత్ రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన రథం ఈసారి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నదని తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రంగనాథాచార్యులు, శ్రీకాంతాచార్యులు, పవన్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, యాదయ్య, లక్ష్మణ్?తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతయే 'అరైవ్ అలైవ్' ఉద్దేశం

• సీఐ నందీశ్వర్ రెడ్డి
• రోడ్డు భద్రత వారోత్సవాలు, రోడ్డు నియమాలపై ప్రతిజ్ఞ
• బాధ్యతయుతమైన డ్రైవింగ్ పెంపొందాలి



**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి) :** ప్రజల్లో రహదారి భద్రత పెంపొందించేందుకు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని సిఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా పాఠశాలలోని పోలీసులు విద్యార్థులతో, వాహనదారులతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో, రహదారుల్లో ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో అవగాహన కల్పించారు. ప్రజలందరూ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఉద్యమంలో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడంతో అరైవ్ అలైవ్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ప్రజల్లో భద్రతా భావం తప్పనిసరిగా పెరగాలని చెప్పారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్ డ్రైవింగ్, పరిమితికి మించిన ప్రయాణం ఇలా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అవుతున్నాయని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలలో రహదారి భద్రత, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలతో రెండు కుటుంబాలు ఛిన్నాభిన్నం



• ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు
• మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి
• జరిమానాలు విధించడం పోలీసులు లక్ష్యం కాదు ప్రతి ఒక్కరు క్షేమంగా ఇంటికి వెళ్లాలి
• సురక్ష అభియాన్ రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో బాలానగర్ డీసీపీ రితీరాజ్



**బాలానగర్, జనవరి 19 (ప్రజాజ్యోతి) :** మద్యం సేవించి వాహనాలను నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని బాలానగర్ డీసీపీ రితీరాజ్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ప్రజల్లో అవగాహన పెంచేందుకు బాలానగర్ పోలీసులు సోమవారం వినూత్న అవగాహనా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్‌లో బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ రాజు ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ యాజమాన్యం సహకారంతో ఈ కార్యక్రమంలో వాహనదారులకు డీసీపీ రితీరాజ్ హెల్మెట్లు పంపిణీ చేశారు.

**కన్నీరు పెట్టించిన బాధితుల గాథలు :** ఈ కార్యక్రమం కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులను భాగస్వామ్యం చేయడం అందరినీ ఆలోచింపజేసింది. ప్రమాద బాధితురాలు వందన మాట్లాడుతూ తన సోదరుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన ప్రమాదం తమ కుటుంబాన్ని ఎలా ఛిన్నాభిన్నం చేసిందో వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఒక చిన్న అజాగ్రత్త రెండు కుటుంబాల భవిష్యత్తును అంధకారం చేస్తుందని, ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆమె కోరారు. అనంతరం బాలానగర్ డీసీపీ రితీరాజ్ (ఐపీస్) మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత సమాజ స్థాపనే 'అరైవ్ అలైవ్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఏటా సుమారు 3,000 ప్రమాదాలు జరుగుతుండగా, దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రాణాలు తీస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదు, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే మా తపన. ఈ 'అరైవ్ అలైవ్' సందేశం ప్రతి ఇంటికీ చేరాలి బాలానగర్ డీసీపీ రితీరాజ్ తెలిపారు తెలిపారు. ఈ సదస్సులో కూకట్?పల్లి ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, లా అండ్ ఆర్డర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్?పల్లి ఎంవీఐ శ్రీను బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ హరినాథ్, బాలానగర్ ఆర్?ఐ నాగమణి, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే పరిష్కారం, అభివృద్ధే లక్ష్యం

దత్తాత్రయ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచచవతీతీచంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలో పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాలను కాలనీ వాసులు కార్పొరేటర్‌కి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తాత్రయ కాలనీలో దాదాపు తొంబై అభివృద్ధి పనులు పూర్తైనట్లు కాలనీ వాసులే చెప్పడం సంతోషంచదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషితో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని తెలియచేసారు. కాలనీలోని ఒక గల్లీలో మంజీరా నీటిలో డ్రైనేజీ నీరు కలిసి త్రాగు నీరు కలుషితం అవ్వుతుందని కాలనీ మహిళలు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకురగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను త్వరలో పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, జగదీష్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీరేషం, అశోక్, నాగభూషణం, కృపాకర్ గౌడ్, లింగం, సత్తయ్య, ఎమ్.డి మోసిన్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, రామకృష్ణ, యాదగిరి, జిహెచచవతీతీచంసి అధికారులు, వాటర్ వర్క్స్ మేనేజర్ రూప్సీ, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# రద్దయిన బస్సులు వెంటనే పునః ప్రారంభించాలి



• పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా • కల్వకుర్తి డిపో అధికారికి వినతి అందజేత • వినతి ఇచ్చినా అధికారుల్లో కొరవడిన స్పందన • కుంటి సాకులతో కాలం వెళ్లదీస్తున్న అధికారులు

**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):** కరోనా సమయంలో రద్దయిన బస్సుల్ని పునః ప్రారంభించాలని పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా చెప్పారు. సోమవారం కల్వకుర్తి డిపో అధికారులకు రవీందర్ గుప్తా వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో కల్వకుర్తి డిపో అధికారులు మాల్ వివిధ గ్రామాలకు వచ్చే బస్సులను రద్దు చేశారని రవీందర్ వినతిలో చెప్పారు. యాచారం , కడ్తల్ , ఆమనగల్, మాడుగుల, మేడిపల్లి మాల్, హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు బస్సులు బంద్ చేశారని ఈ విషయమై వినతి అందజేసిన సంబంధిత అధికారుల్లో స్పందన కొరవడిందని పైపెచ్చు కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. నిత్యం చాలీచాలని బస్సుల్లో కూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల క్షేమం అధికారులకు పట్టదా అని ప్రశ్నించారు. ప్రయాణికుల భద్రతయే ఆర్టీసీ లక్ష్యం అని చెబుతున్న ఆర్టీసీ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఇకనైనా బస్సుల్ని పునః ప్రారంభించాలని కోరారు. సమస్యలు పరిష్కరించుకుంటే డిపోకు చెందిన బస్సుల్ని అడ్డుకుంటామని రవీందర్ వినతిలో చెప్పారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



**పరిగి, జనవరి 19 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.23 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేరుమీదనే ఇస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామని, పేదల కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రారంభించామని అన్నారు. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా,ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుంది అని అందుకే ప్రతి పథకంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, ముఖ్యంగా మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం పరిగి మునిసిపాలిటీ పరిధిలోని 2వ వార్డు మల్లెమోని గూడలో ప్రజలకు తాగునీటి వసతి కల్పించేందుకు నూతన బోరు వేయించారు. అలాగే ఖాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్?ను ప్రారంభించి ప్రజలకు నీటి సరఫరా అందుబాటులోకి తీసుకొచ్చారు.

# యువత శ్రేయస్సు కోసం తాత్కాలిక క్రీడ మైదానం ఏర్పాటు

– దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు



**యలాల్ జనవరి 19 ప్రజా జ్యోతి :** యువత శ్రేయస్సు కోసం తాత్కాలిక క్రిడా మైదానం ఏర్పాటు చేయడం జరిగిందని దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు పేర్కొన్నారు. సోమవారం యాలాల మండలం దేవనూరు గ్రామంలో యువతను దృష్టిలో పెట్టుకొని క్రీడా మైదానాన్ని ట్రాక్టర్ సహాయంతో చదును చేశారు. ఈ సందర్భంగా దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు మాట్లాడుతూ... గత సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు మరియు పాఠశాల విద్యార్థులకు క్రీడ మైదానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. గ్రామ యువకులు ముందుకు వచ్చి క్రీడ మైదానాన్ని స్వధినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో గ్రామ యువకులు వర్షం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్‌లో చేరిన జగన్

– జిన్గుర్తిలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ – మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి





**తాండూరు జనవరి 19 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం జినుగూర్తి గ్రామానికి చెందిన యువ నాయకుడు జగన్ ముదిరాజ్, తన స్నేహితులతో కలిసి స్థానిక బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి నాయకత్వంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ సమక్షంలో బిఆరచవతీతీచస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన యువ నాయకుడు జగన్ ముదిరాజ్ చురుకైన కార్యకర్తగా పనిచేస్తాడు అనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. అదేవిధంగా ఇక గ్రామంలో తిరుగులేని శక్తిగా బిఆరచవతీతీచస్ పార్టీ కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్,జినుగుర్తి సర్పంచ్ శరణ్, పార్టీ సీనియర్ నాయకుడు ఉమాశంకర్, గ్రామానికి చెందిన బొంకూరు దేవయ్య, పలువురు యువకులు భారీ ఎత్తున తరలి వచ్చి బిఆర్ ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పారు.

# ఖమ్మం సభతో కమ్యూనిస్టుల బలం తెలిసిపోయింది

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్





**కుత్బుల్లాపూర్ జనవరి 19(ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిన్న ఖమ్మంలో జరిగినటువంటి భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది సిపిఐ కార్యకర్తలు తరలిరావడం ఆహ్వానించదగ్గ పరిణామం అని దీన్ని చూసి కమ్యూనిస్టులను హేళన చేసేటువంటి రాజకీయ నాయకులకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. బూర్జువ పార్టీలు తమ పార్టీ మీటింగ్లకు కార్యకర్తలకు మందును డాబును బిర్యానీ పొట్లాలను ఇచ్చి తీసుకెళ్లే సంప్రదాయం కనిపిస్తున్న సందర్భంలో సిపిఐ పార్టీకి వచ్చేటువంటి కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పేద ప్రజల కోసం కార్మికుల కోసం రైతుల కోసం మహిళల కోసం నిజంగా పోరాటం చేసేటువంటి పార్టీ కమ్యూనిస్టు పార్టీని అని అనుకోని స్వచ్ఛందంగా వచ్చే సంప్రదాయం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు ఉందని ఈ విషయం బూర్జువా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు కూడా తెలుసని అన్నారు. ఈ బహిరంగ సభ ద్వారా సిపిఐ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం పెరిగిందని రానున్న రోజుల్లో ఈ సభను స్ఫూర్తిగా తీసుకొని సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసి సమ సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు.

# బహదూర్పల్లిలో కీ.శే. మైసీగారి కిష్టయ్య విగ్రహ ఆవిష్కరణ

– కొలన్ హన్మంత్ రెడ్డి, భూపతి రెడ్డి ఘన నివాళులు



**కుత్బుల్లాపూర్ జనవరి 19(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బహదూర్పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ తండ్రి కీ.శే. మైసీగారి కిష్టయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కీ.శే.మైసీగారి కిష్టయ్య సాదాసీదా జీవితం గడుపుతూ సమాజంలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తి అని అన్నారు. వారి విలువలు, సంస్కారం వారి కుమారుడు మైసిగారి శ్రీనివాస్ ప్రజాసేవలో స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వారి కుటుంబం చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, జనవరి 19 ( ప్రజాజ్యోతి): తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వర డిగ్రీ,పీజీ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల తెలుగు విభాగం సహకారంతో సహకారంతో సోమ, మంగళవారాల్లో ఈ కార్టూన్ల ప్రదర్శనను





ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలకు చెందిన వివిధ కార్టూనిస్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. యువతను కార్టూనిస్టులుగా ప్రోత్సహించాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కార్టూనిస్టులు పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, రిప్రెజెంటివ్ పర్సన్ కళ్యాణం శ్రీనివాస్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, తెలుగు విభాగం అధ్యాపకులు, కార్టూనిస్టులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టు శిక్షణ

కరీంనగర్ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి) నగరంలోని పేద మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర ఐ ఎం ఏ మహిళా విభాగం కన్వీనర్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఝాన్సీ న్యాక్ సంయుక్త



ఆధ్వర్యంలో కుట్టు శిక్షణను అందజేస్తున్నారు.శిక్షణను పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఝాన్సీ తెలిపారు.డాక్టర్ ఝాన్సీ శిక్షణ పొందుతున్న మహిళలతో మహిళలతో మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యం పెంపొందించుకుంటే మార్కెట్లో మంచి వ్యాపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో న్యాక్ శిక్షణ అధికారులు, వైద్యులు ,మహిళలు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ ఫుడ్ పంపిణి చేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు

కరీంనగర్ టౌన్, జనవరి 19( ప్రజాజ్యోతి): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టీబీ వ్యాధితో బాధపడుతున్న 20 మంది పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్లనుగురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి పేషెంట్‌కు ఆరు రకాల పోషకాహార పదార్థాలతో కూడిన ఫుడ్ బాస్కెట్‌తో పాటు 30 గుడ్లను అందజేశారు.టీబీ బాధితుల ఆరోగ్యాభివృద్ధికి పోషకాహారం ఎంతో కీలకమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని రెడ్ క్రాస్



నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, ట్రెజరర్ పొరెడ్డి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఎలగందుల మున్నిందర్, దోమకొండ కృష్ణమూర్తి, టీబీ హాస్పిటల్ డాక్టర్, ఇన్‌చార్జ్ అశోక్‌తో పాటు రెడ్ క్రాస్ సిబ్బంది హాజరయ్యారు.

## సూరారంలో గ్రామ సభ నిర్వహణ

### పలు అభివృద్ధి పనులు చర్చించిన పంచాయతీ పాలకవర్గం

ఎండపల్లి, జనవరి 19 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని,సూరారంలో గ్రామ సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది, గ్రామాభివృద్ధిలో భాగంగా పలు



అంశాలైన ,వీధి దీపాలు అ మ ర్చ డ ం, మురికి కాలువలు శుభ్రం చేయాలని బ్లీచింగ్, దోమల మందు పిచికారి,మహిళా సంఘం భవనం కొరకు స్థలం కేటాయింపు లాంటి,పలు అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెల్పురి రవీందర్,వార్డు సభ్యులు చెల్పురి నీరజ ,పంచాయతీ కార్యదర్శి మహేందర్, కొంగల రామ్ రెడ్డి రెడ్డి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సారక్క, మహిళా సంఘాల ప్రతినిధి శ్యామల,మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్ రాజలక్ష్మి , ఉపాధిహామీ సహాయకురాలు సరిత,గణేష్,సంతోష్, రాజేష్ ,విష్ణు, మహిళలు యువత పాల్గొన్నారు,

# గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు..!!

**మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై పార్టీల**

**వ్యూహాత్మక కసరత్తు**

**పార్టీ టికెట్ల కోసం పోటాపోటీగా ఆశావాహుల లాబీయింగ్..**

**మున్సిపల్ ఎన్నికల సమీక్ష ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఈసారి ఎన్నికల్లో ప్రయోగాలు వద్దని, గెలిచే అవకాశాలు ఉన్న గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇవ్వాలనే దిశగా ప్రధాన రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.**

కోరుట్ల ,జనవరి 19 ప్రజాజ్యోతి: గత ఎన్నికల ఫలితాలు, వార్డు వారీ ఓటింగ్ సరళి, కుల సమీకరణలు, గ్రౌండ్ లెవెల్ ఫీడ్‌బ్యాక్, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటూ పార్టీల అధిష్ఠానాలు అభ్యర్థుల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ఈసారి ఒక్కో వార్డు మీద ప్రత్యేక సర్వేలు, స్థానిక నేతల అభిప్రాయాలు, కార్యకర్తల




సూచనలు ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. కోరుట్లలో గతంలో గెలిచిన కౌన్సిలర్లు, ప్రజల్లో గుర్తింపు ఉన్న నేతలు, సంక్షేమ పథకాల అమలులో చురుకుగా వ్యవహరించిన అభ్యర్థులకు మళ్లీ టికెట్లు ఖాయం అన్న చర్చ వినిపిస్తోంది. అదే సమయంలో కొత్త ముఖాలు, రాజకీయ అనుభవం తక్కువగా ఉన్న ఆశావహులకు ఈసారి నిరాశ తప్పదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యక్తమవుతోంది. వార్డు రిజర్వేషన్ల మార్పులు కొందరు సీనియర్ నేతలకు షాక్ ఇవ్వగా, మరికొందరికి అదృష్టంగా మారాయి. మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల నేపథ్యంలో పార్టీల్లో అంతర్గత పోటీ మరింత పెరిగింది. కొన్ని వార్డుల్లో టికెట్ కోసం ఒకరికొకరు పోటీగా లాబీయింగ్ చేయడం, అధిష్ఠానాల చుట్టూ తిరగడం జోరుగా సాగుతోంది. ఈసారి డబ్బు ఖర్చు చేసే సామర్థ్యాన్ని కంటే ప్రజల్లో ఉన్న స్వీకారం, గెలిచే సామర్థ్యానికే పార్టీల పెద్దపీట వేస్తున్నట్టు సమాచారం.

గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులకు మరో అవకాశం ఇవ్వాలనే ఆలోచన కూడా కొన్ని పార్టీల్లో ఉందని తెలిసింది. ప్రధాన పార్టీలన్నీ కోరుట్లను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. అధికార పార్టీగా కాంగ్రెస్ తన పట్టు నిలుపుకోవడంపై దృష్టి పెట్టగా, బీజేపీ పట్టణ ఓటును పూర్తిగా ఆకర్షించేందుకు కొత్త వ్యూహాలు రచిస్తోంది. బీఆర్ఎస్ కూడా స్థానిక అసంతృప్తిని క్యాష్ చేసుకునే ప్రయత్నాల్లో ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. టికెట్ల ప్రకటన వరకు కోరుట్ల రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం ఉంది. ఎవరికీ టికెట్ వస్తుందో, ఎవరి ఆశలు ఆవిరి అవుతాయో అన్న ఉత్కంఠతో ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఒక విషయం మాత్రం స్పష్టం...ఈసారి కోరుట్లలో గెలుపు గుర్రాలకే టికెట్లు ఖాయం.

## అల్ఫోర్స్ గర్ల్స్ ఈ–టెక్నో పాఠశాల విద్యార్థినులకు జిల్లా సెషన్స్ కోర్టులో అవగాహన కార్యక్రమం

కరీంనగర్ టౌన్ జనవరి 19 (ప్రజా జ్యోతి ):





వావిలపల్లిలోని అల్ఫోర్స్ గర్ల్స్ ఈ–టెక్నో పాఠశాల 8వ తరగతి విద్యార్థినులు న్యాయవ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన పొందేందుకు భాగంగా జిల్లా సెషన్స్ కోర్టును ఫీల్డ్ ట్రిప్‌గా సందర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వాణి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి ( సెకండ్ అడిషనల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ), కరీంనగర్ వెంకట సత్య రాజు కిరణ్ విద్యార్థినులకు కోర్టు విధానాలు, న్యాయ ప్రక్రియలు, కేసుల విచారణ విధానం, న్యాయస్థానాల ప్రాముఖ్యత వంటి అంశాలపై సవివరంగా వివరణ ఇచ్చారు. విద్యార్థినులు అడిగిన వివిధ ప్రశ్నలకు న్యాయమూర్తి ఓర్పుతో సమాధానాలు ఇవ్వడంతో పాటు, చట్టంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని, న్యాయవ్యవస్థలో పౌరుల పాత్రను స్పష్టంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థినుల్లో చట్టంపట్ల గౌరవం, న్యాయస్ఫూర్తి మరియు బాధ్యతా భావాన్ని పెంపొందించిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కోర్టు సందర్శన కార్యక్రమం విద్యార్థినులకు విద్యాపరంగా ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజ్ఞానాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

## ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 19 (ప్రజాజ్యోతి): ప్రత్యేక అధికారులు జిల్లాలోని ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడి మౌలిక వసతులు సహా పలు అంశాలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా



సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు జిల్లాలోని ప్రతి పాఠశాలను ప్రత్యేక అధికారులు సందర్శించాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ప్రత్యేక తరగతులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, విటమిన్ గార్డెన్ నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలని, మధ్యాహ్న భోజనం



నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. టాయిలెట్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు ఎక్కడెక్కడ జరిగాయో వాటికి సంబంధించిన ఫోటోలను జిపిఎస్ ద్వారా నిర్దిష్ట వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేయాలని, నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విటమిన్ గార్డెన్ల నిర్వహణ, సాయంకాలం తరగతులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు క్లబ్బులు ఏర్పాటు చేశామని, వాటి పనితీరును తెలుసుకోవాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

**'ప్రజావాణి' కి 250 దరఖాస్తులు:**

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. మొత్తం 250 దరఖాస్తులు వచ్చాయి.

## కోరుట్ల 18వ వార్డులో మార్పు సంకేతం

### సేవా సంకల్పంతో ప్రజల మధ్యకు అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్

### ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే నా లక్ష్యం మీ మద్దతే నా బలం

కోరుట్ల,జనవరి 19 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. 18వ వార్డులో ప్రజల నిత్య సమస్యలకు పరిష్కారం చూపాలనే దృఢ సంకల్పంతో అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ రాజకీయ రంగంలోకి అడుగుపెట్టడం స్థానికంగా విశేష చర్చకు దారితీస్తోంది. న్యాయవృత్తిలో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, ప్రజాసేవే తన లక్ష్యమని స్పష్టంగా ప్రకటించడంతో వార్డులో ఆశాభావం వెల్లివిరుస్తోంది.నిత్యం ఎదురయ్యే తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, శిథిలమైన రోడ్లు,




పారిశుద్ధ్య లోపాలు, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం, పేదల హక్కులపై అవగాహన లేకపోవడం వంటి సమస్యలు 18వ వార్డులో తీవ్రంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ అధ్యయనం చేసి, చట్టబద్ధంగా వ్యవస్థాపకంగా శాశ్వత పరిష్కారాలు అందించడమే తన ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ మాట్లాడుతూ,ప్రజల వద్దకు వచ్చి వాగ్దానాలు చేసి వెళ్లిపోవడం కాదు సమస్యను వేరుతో సహా పరిష్కరించడమే నా ఆశయం. న్యాయవాదిగా నాకు ఉన్న అనుభవం, పరిజ్ఞానం ప్రజల హక్కుల పరిరక్షణకు ఉపయోగపడాలిఅని అన్నారు.న్యాయపరమైన అవగాహన లోపంతో అనేక కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాయని, అలాంటి వారికి దారి చూపడమే తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. భూ సమస్యలు, సర్టిఫికెట్లు, పెన్షన్లు, గృహ పథకాలు, సంక్షేమ పథకాల విషయంలో ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడతానని హామీ ఇచ్చారు వార్డులో యువతకు ఉపాధి అవకాశాలపై మార్గనిర్దేశం, మహిళల భద్రత, వృద్ధుల సంక్షేమం, పేద కుటుంబాలకు న్యాయ సహాయం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని తెలిపారు.

ప్రజల సమస్యలే నా రాజకీయ అజెండా... ప్రజల నమ్మకమే నా అసలైన సంపదఅని ఆయన పేర్కొన్నారు.ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ సేవా దృక్పథాన్ని స్థానికులు ప్రశంసిస్తున్నారు. సమస్యలపై స్పష్టమైన అవగాహన, పరిష్కారాలపై స్పష్టమైన దృక్పథం కలిగిన వ్యక్తి కావడంతో 18వ వార్డులో ఆయనపై విశ్వాసం పెరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు మాటలకే పరిమితమైన నాయకత్వానికి భిన్నంగా, పనిచేసే నాయకుడు అవసరమన్న భావన ప్రజల్లో బలపడుతోంది.రానున్న రోజుల్లో కోరుట్ల పట్టణ రాజకీయాల్లో 18వ వార్డు కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ ముందుకొచ్చిన ఈ సేవా సంకల్పం, ప్రజల మద్దతుతో బలపడితే, వార్డు అభివృద్ధికి ఒక కొత్త అధ్యాయం ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఐద్వా జాతీయ మహాసభల పోస్టర్ల
# ఆవిష్కరణ చేసిన తన్నీరు కృష్ణవేణి

– హైదరాబాదులో ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

– ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి



**కల్లూరు జనవరి 19 ప్రజా జ్యోతి** ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో ఐద్వా 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని 25వ తేదీన జరిగే బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనలని పిలుపునిస్తూ కల్లూరులో మహాసభల పోస్టర్ను ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే ప్రభుత్వం చీరల్ని పంచడం కాకుండా తెల్ల రేషన్ కార్డు ఉండి అర్హులైన ప్రతి మహిళకు చీరలను పంచాలని , మహిళలకు ప్రభుత్వం ఇస్తానన్న 2500 రూపాయల పథకాన్ని వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాటి పండ్ల కేజీయ,నిర్మల, మల్లీశ్వరి ,స్వప్న చిట్టెమ్మ, పావని, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని రాజకీయ
# నాయకుడు ఉప ముఖ్యమంత్రి

కల్లూరు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి

**కల్లూరు జనవరి 19 ప్రజా జ్యోతి** దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు అని సోమవారం కల్లూరు మండల కిసాన్



కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి మీడియా సమావేశంలో అన్నారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తొలి పలుకులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై అక్కసుతో లేనిపోని కథనాలు వండి వార్చారని ప్రజాపాలనలో రాష్ట్రం సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజలకు సుభిక్ష, సుపరిపాలన అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటున్న మచ్చలేని రాజకీయ నాయకులు భట్టి విక్రమార్క అని అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఉన్నతమైన పదవిలో ఉ ఒడటం ఇష్టం లేకే రాధాకృష్ణ దొర అహంకారంతో బడుగు బలహీన వర్గాల నాయకులు పై కావాలని పని కట్టుకుని ఇష్టారాజ్యంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు ఊరుకోబోరని భేషరతుగా రాధాకృష్ణ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## గ్రామ పాలన
# బలోపేతానికి సర్పంచుల శిక్షణ

– నూతన సర్పంచులకు విధివిధానాలపై అవగాహన



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 19, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఆదేశాల మేరకు సర్పంచులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం పట్టణంలోని డా. మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్స్ లో ఈ శిక్షణ కొనసాగుతోంది. ఈ శిక్షణకు అన్నపురెడ్డిపల్లి మండలంలో గల పది గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరయ్యారు. నూతనంగా ఏర్పడిన సర్పంచులకు గ్రామ పాలనలో అనుసరించాల్సిన విధివిధానాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల సమర్థ నిర్వహణపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. గ్రామాల్లో పారదర్శక పాలన అమలు, ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించే విధానాలు, నిధుల వినియోగంలో జాగ్రత్తలు, రికార్డుల నిర్వహణ, గ్రామ సభలు మరియు సమావేశాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ సెషన్లు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా సర్పంచులు తమ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించి గ్రామాభివృద్ధికి వేగం చేకూర్చగలరని అధికారులు అభిప్రాయపడ్డారు

## గర్భిణీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

– డాక్టర్ ప్రతాప్



**పినపాక,జనవరి 19(ప్రజాజ్యోతి):** గర్భంలో ఉన్న శిశువు దినదిన ప్రవర్ధమానం చెందాలంటే గర్భిణీ తల్లి తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రతాప్ సూచించారు. సోమవారం పినపాక పీహెచ్ సీలో గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భధారణ కాలంలో సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో కీలకమన్నారు. తగినంత విశ్రాంతి, ఐరన్––ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే శిశువు శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తుంది: ఎమ్మెల్యే

– మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా





**కల్లూరు జనవరి 19 ప్రజా జ్యోతి** నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ మెప్మా పరిధిలోని మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీకి నిధులు వస్తాయి ఊహించనంత అభివృద్ధి జరుగుతుందని మహిళ మణులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆడపడుచులకు చేనేత కార్మికులతో దబదపాలుగా నేత చీరలను నేయించి పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధికి దోహదం చేస్తుందని ఇందులో భాగంగా మహిళా అభివృద్ధికి కృషి చేస్తున్నారు అన్నారు. మున్సిపాలిటీలో 5400 ఎస్ హెచ్ పి ల 9500 మహిళలలో 35 ఎస్ హెచ్ పి గ్రూపులకు కోటి 12 లక్షలు రూపాయలు మరియు 25 లక్షల 20వేల వడ్డీ లేని రుణాలు ఇచ్చారు అన్నారు. మెప్మా పల్లెల్లో జరిగే అన్ని వసతులు ఉంటాయని మెప్మా కార్యక్రమాలలో వికలాంగులకు సంబంధించిన సపరేటుగా గ్రూపులుగా తయారీ చేసే రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడా లేని విధంగా మహిళలకు ఖమ్మంలో మహిళ ఇనార్బిట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏ ప్రాంతం నుండైనా ఉత్పత్తిలను స్వీకరించి అమ్మే మార్కెట్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలానికి మహిళా భవన్ ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా పురోగతికి ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచిస్తుందని వాటిలోనీ ఉచిత బస్సు మహాలక్ష్మి పథకం ఇందిరా గృహ జ్యోతి, ఆరోగ్యలక్ష్మి, అనేక పథకాల ద్వారా మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో అభివృద్ధికి పట్టం కట్టాలని మున్సిపాలిటీలో హస్తం పార్టీ విజయం కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఐ పి డి, తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్ డి హరిత, మున్సిపాలిటీ కమిషనర్ మేడూరి రామచంద్రరావు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్స్, ఏపిఎం, మెప్మా ఏ ఈ బి సురేష్, అంగన్వాడి సూపర్వైజర్స్ మున్సిపాలిటీ సిబ్బంది,మరియు కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆళ్లకుంట నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్, దామాల రాజు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, పెద్ద కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# భట్టిపై అసత్య రాతలు తగవు

– ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 40 ఏళ్ల మచ్చలేని రాజకీయ జీవితంపై విమర్శలా బీజేపీని బలపర్చేందుకే మంత్రివర్గంలో చిచ్చుకు యత్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ డిమాండ్ ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై ఏబీఎన్ రాధాకృష్ణ తన 'కొత్త పలుకు'లో రాసిన రాతలు సత్య దూరంగా ఉన్నాయనిహోఖమ్మం కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు.హోపత్రికా స్వేచ్చను అడ్డం పెట్టుకుని ప్రజా నాయకులపై బురద చల్లడం తగదని హెచ్చరించారు. గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క, గత 40 ఏళ్లుగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని నూతి సత్యనారాయణ గౌడ్ గుర్తు చేశారు. "దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా తెలంగాణ ఏర్పాటులో భట్టి కీలక పాత్ర పోషించారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన అటువంటి నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు.తెలుగుదేశం పార్టీతో పొత్తులో ఉన్న బీజేపీని తెలంగాణలో బలపరచాలనే దురుద్దేశంతోనే ఏబీఎన్ ఇటువంటి అసత్య కథనాలు రాస్తున్నదని అర్థమవుతుందన్నారు. కావాలని రాష్ట్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు సృష్టించి, ప్రభుత్వంపై అస్థిరత కల్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమేనన్నారు. భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలం కలిగిన వ్యక్తి అని, ఉప ముఖ్యమంత్రి గా,ఆర్థిక శాఖా మాత్యులుగా, ఇంధన శాఖా మాత్యులుగా బాధ్యతో నిర్వహిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలోపెట్టి ఉద్యోగులకు 01 వ తారీఖున జీతాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర జి డీ పి అభివృద్ధిని పెంచుకుంటూ వస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ,మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అనేక విధాలుగా మహిళలకు బ్యాంకు రుణాలు, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమపదకాలను ప్రవేశ పెడుతున్నారని,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని అనేక ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు,వైద్యాభివృద్ధికి 100 పడకల ఆస్పత్రులు నిర్మిస్తున్నారని,అటువంటి నిస్వార్థ నేతపై అసత్య ఆరోపణలు రాయడం సూర్యునిపై ఉ మ్మి వేసిన చందంగా ఉన్నదని అన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించినప్పుడు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడింది. ఈ రోజు అదే పార్టీకి మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు. మీ చానల్ కు, ఇతర మీడియా సంస్థలకు ఉన్న వ్యక్తిగత తగాదాలను కాంగ్రెస్ పార్టీకిహోంటకట్టడం సరికాదన్నారు.తెలంగాణ సమాజం హర్షించని విధంగా, కేవలం మీ అనుకూల వ్యక్తులను బలపరిచేందుకు రాసే రాతలను కాంగ్రెస్ కార్యకర్తలు గమనిస్తున్నారనిహో పేర్కొన్నారు.ఇకనైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి ఖమ్మం పర్యటనను విజయంతం చేసిన నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు,శ్రేణులు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# గ్రామపాలనలో సర్పంచ్‌లు

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి – కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం: జనవరి19 ప్రజా జ్యోతి** గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని, అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తుచేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని, పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా వేతనాలు సమయానికి చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉ ఒటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులుగా, ప్రజల సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలకు తక్షణ స్పందస్తు గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి భవిష్యత్తుకై
# రాజీలేని పోరాటాలు




**ఇల్లందు, జనవరి 19, ప్రజాజ్యోతి:** సింగరేణి భవిష్యత్తు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఏఐటీయుసి అనుబంధ సింగరేణి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజకుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఏఐటీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, దీన్ని అడ్డుకునేందుకు దశల వారి ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం మూలాన సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల పనితీరు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నూతన భూగర్భ గనుల ఏర్పాటు, ఓసీలకు అనుమతులకు జాప్యం అవుతుందని తెలిపారు. డిమాండ్ కు తగినంత బొగ్గు ఉత్పత్తి నాణ్యత ధరలలో వ్యత్యాసం గుర్తించడంలో సంస్థ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇతర ప్రాంతాల నుండి వినియోగదారులు బొగ్గు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రస్తుత మార్కెట్ కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి ధరలను నిర్ణయించి సంస్థ మనుగడకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంస్థకు పూర్తి స్థాయిలో సీయండి లేకపోవడం వల్ల నిర్ణయాలు తీసుకోకపోవడం, సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్లు తక్కువ కాల పరిమితులతో పని చేయడంతో సంస్థకు సంబంధించిన సమస్యలను అవగాహన చేసుకోవడం సాధ్యం కావట్లేదని ప్రభుత్వం శాశ్వత అధికారులను నియమించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బొగ్గు గనులకు పుట్టినిల్లయిన ఇల్లందును కాపాడుకునేందుకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కోయగూడెం, పూసపల్లి ఓసీలను ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు ఉపాధి కల్పించేందుకు మినీ థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, బానోత్ బాలాజీ, గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, పిట్ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు, దాట్ల శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు
# స్కూల్ బ్యాగుల పంపిణీ







**ఇల్లందు, జనవరి 19, ప్రజాజ్యోతి:** మండలంలోని మాణిక్యారం గ్రామంలోని ఎల్లాపురం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం కెఎన్ఢి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చీమల కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్వీఆర్ వెంకటేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం స్వర్ణలత, పడిగ సంతోష్, మోకాళ్ళ కృష్ణ, పొడుగు నరసింహరావు, ట్రస్ట్ సభ్యులు పులసం రవికుమార్, శిరోమణి, గంగరాజు, చిట్టెమ్మ, రామకోటి, దొరబాబు, సత్యం, వెంకటమ్మ, చీమల సాగర్, నంగయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకురావాలి

### – ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జనవరి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఎస్పీ దరావత్ జానకీ సోమ వారం తన కార్యాలయంలో ప్రజాజ్యోతి దినపత్రిక 2026 సంవత్సర కాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా దరావత్ జానకీ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా కీలక బాధ్యత వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకురావడం, సమాజంలో చట్టపాలనపై అవగాహన కల్పించడం, భద్రతా అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ప్రజాజ్యోతి వంటి పత్రికలు విశేషంగా కృషి చేస్తున్నాయని ప్రశంసించారు. పోలీస్ శాఖ, మీడియా సమన్వయం బలపడితే సమాజంలో నేర నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ శ్రీనివాస్ ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి సుందర్ చారి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అరబ్ అధ్యక్షుడు షేక్ రాక

మొదటిపేజీ తరువాయి..

కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది‘ అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు



దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అల్ నహ్యాన్‌కు ప్రధాని మోదీ చెక్కతో కళాత్మకంగా రూపొందించిన ఓ పెద్ద ఊయలను కానుకగా ఇచ్చారు. దీన్ని గుజరాత్‌లో తయారు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ కలిసి కాసేపు ఆ ఊయలపై కూర్చుని సంభాషించుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో తయారు చేసిన వెండి పె÷–టటెలో కశ్మీరీ పశ్మీనా శాలువాను బహుమతిగా ఇచ్చారు. అల్ నహ్యాన్ తల్లికి కూడా పశ్మీనా శాలువాతోపాటు కుంకుమ పువ్వు అందజేశారు. ఇరాన్– అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

ఖమ్మం,జనవరి19(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్



ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది.

# కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు వెంటనే భారతరత్న ప్రకటించాలి

### టీడీపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్

కోరుట్ల,జనవరి 19 ప్రజాజ్యోతి కీర్తిశేషులు నందమూరి తారకరామా రావుకు వెంటనే భారతరత్న బిరుదు ప్రకటించాలని కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్, ఎన్టీఆర్ జిల్లా అభిమాన సంఘ అధ్యక్షులు మానుక ప్రవీణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ 31,వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ





సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..కీర్తిశేషులు ఎన్టీ రామారావు తెలుగు చలన చరిత్రలో, రాజకీయ రంగంలో ఒక చరిత్ర సృష్టించి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న వ్యక్తి అని కొనియాడారు.

కేవలం పార్టీ స్థాపించిన కేవలం 09 నెలల వ్యవధిలోని అధికారం చేపట్టి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న ఘనత ఎన్టీఆర్ కు దక్కిందని,అలాగే చలనచిత్ర పరిశ్రమలలో ఎన్నో పాత్రలకు జీవం పోసి రాముడు, శ్రీకృష్ణుడు, రావణ పాత్రలు పోషించి ఇటు రాజకీయ రంగంలోనూ అలాగే రెండు రూపాయలకి కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, జనత వస్త్రాలు, పక్కా గృహ నిర్మాణ పథకం, మండలిక వ్యవస్థ, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రైతులకు స్లాబుపై కరెంటు, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్స్ ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలుగు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని అలాగే కేంద్రంలో కూడా నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా చరిత్ర సృష్టించి కేంద్ర ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసిన ఘనత మన ఎన్టీఆర్ దేనని, కాబట్టి ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్రం వెంటనే ఎన్టీఆర్ కు భారతరత్న బిరుదును ప్రకటించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పోడేటి రమేష్ గౌడ్, రహీం, ఎండి రఫీ యుద్దీన్, కొక్కుల మహదేవ్, ఎనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయ్ కుమార్, బాదం మోహన్, ఎల్ అంజయ్య, రమేష్,అలాగే తెలుగు మహిళా నాయకురాలు, మైనార్టీ నాయకురాలు రజియా బేగం, మిశ్రా కౌసర్, సాజిదా పర్వీన్, రాణి, కమల, రుచిత, తెలుగు యువత నాయకులు నదీమ్, సుల్తాన్, సిద్ధార్థ, భాను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని,ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని



జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు.సోమవారం ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్‌లో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ పరిపాలన,అభివృద్ధిపై శిక్షణలో భగంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ శాసనసభ్యులు విజయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, సర్పంచ్ పదవి అత్యంత ముఖ్యమైనదని,ప్రతి సర్పంచ్ అధికారులుతో సమన్వయం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.సోమవారం నుంచి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచాయతీ చట్టం 2018 ప్రకారం అన్ని నియమాలు, నిబంధనలను,విధులు,బడ్జెట్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు,ప్రభుత్వ పథకాల వినియోగం,అధికారులు సంప్రదింపు విధానం వంటి అంశాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు.గ్రామాల అభివృద్ధిలో విద్య,ఆరోగ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు.జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు.గత 10వ తరగతి పరీక్షల్లో 10 శాతం మెరుగుదల సాధించామని, డీఎంఎఫ్టీ నిధుల ద్వారా విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు.సర్పంచ్‌ల సహకారంతో విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించి,ఆరోగ్యం,పోషకాహారం, ప్రాథమిక విద్యకు బలమైన పునాదిగా మార్చాలని సూచించారు.నీతి ఆయోగ్‌లో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా ఎంచుకున్నప్పటికీ,చిత్తశుద్ధితో పనిచేసి ఐదో స్థానాన్ని సాధించి,ఒక కోటి రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగిందన్నారు.గ్రామంలో మార్పు ఒక రోజులో రాదు కాబట్టి, అభివృద్ధికి నిరంతర కృషి మరియు స్థిరమైన పని అవసరమని తెలిపారు.గ్రామాల్లో గుడిసె ఇల్లు లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసి,ఒక్కో ఇంటికి రూ.5 లక్షల వరకు నిధులు ఇస్తున్నామని తెలిపారు.ఈ విధమైన రాష్ట్ర,కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులైన గ్రామ ప్రజలకు పూర్తిగా చేరేలా సర్పంచ్‌లు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు.గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై ప్రజలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం సర్పంచ్‌ల బాధ్యత అని తెలిపారు.గ్రామస్థాయిలో జనన సర్టిఫికెట్లు,తాగునీటి సరఫరా,మౌలిక వసతుల పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రతి వారంలో ఒక గంట సమయాన్ని సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను త్వరగా పరిష్కరించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.సర్పంచ్ ఆలోచనలో వచ్చిన మార్పు జిల్లా స్థాయిలో ఐదు లక్షల ప్రజలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుందని తెలిపారు.ఈ ఐదు రోజుల శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకొని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.గతంలో గ్రామాల్లో డంప్ యార్డులు,ట్రాక్టర్లు,వాటర్ ట్యాంకర్లు, చెట్లు నాటడం,క్రీడా మైదానాలు,శ్మశాన వాటికలు వంటి అనేక అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టామని తెలిపారు.రాబోయే ఐదేళ్లలో విద్య, వైద్యం,మహిళల సాధికారత,రైతుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన, పర్యావరణ పరిరక్షణతో పాటు విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రణాళికలు రూపొందించుకొని పంచాయతీ సెక్రటరీల సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.ఎన్ఆర్ఈజీఎస్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు తదితర పథకాల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు.రాష్ట్రపతి తర్వాత చెక్ పవర్ ఉన్నది సర్పంచ్‌లకేనని పేర్కొంటూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. బేధాభిప్రాయాలు లేకుండా సర్పంచ్‌లు,వార్డు సభ్యులు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు.చేను బాటల అభివృద్ధి కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేశామని, మిగిలిన గ్రామాలకు కూడా త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు.సర్పంచ్‌లు,వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శులు ఐక్యతతో పనిచేస్తే గ్రామాలు మరింత ముందుకు వెళ్తాయని తెలిపారు.గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు,డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం,డిపిఓ శ్రీకాంత్,బెటాలియన్ కమాండెంట్ జయరాజు,సర్పంచులు, ఎంపిడిఒలు, పాల్గొన్నారు.

## బీజేపీ నూతన అధ్యక్షుడుగా నితిన్ నబీన్



మొదటిపేజీ తరువాయి..

కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ప్రధాని మోదీ మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. 55ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది.

## ఉన్నతాధికారులకు లంచాలు

మొదటిపేజీ తరువాయి..

ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో సుశీ ఇన్‌ఫ్రా నేరపూరిత కుట్రకు పాల్పడిందంటూ ఢిల్లీ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సీబీఐ నమోదు చేసిన ఆ ఎఫ్ఐఆర్‌లో మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ ఎ–15 గా ఉన్నది. సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్‌కు భారీగా లంచాలు ఇచ్చినట్టు సీబీఐ విచారణలో బయటపడింది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలోని పనుల కోసం అధికారులకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు ఇచ్చినట్లు గుర్తించింది. సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్ అకౌంట్లలో దాదాపు రూ.1 కోటి వరకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు జమచేసినట్లు తేలింది.

## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

మొదటిపేజీ తరువాయి..

బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల -దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్-తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం-కొండా సురేఖ, మహబూబాబాద్ - పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ - దామోదర రాజనరసింహ, జహీరాబాద్ - అజారుద్దీన్ మెదక్ - వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ - వాకిటి శ్రీహరి, నల్గొండ - అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి - సీతక్క, వరంగల్ - పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి - జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967